ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888
పేజీలు : 4 సంపుటి : 01 - సంచిక 191 ఆంధ్ర ప్రదేశ్ , తెలంగాణ బుధవారం16- 10 - 2024 వెల - 2
Digital Edition

## మూసీ ప్రాజెక్టుపై తీవ్ర ఆరోపణలు... కేటీఆర్‌పై కేసు నమోదు

- మూసీ ప్రాజెక్టుపై కేటీఆర్ ఆరోపణలు
- ఢిల్లీకి రూ.25 వేల కోట్లు పంపిస్తున్నారని కేటీఆర్ ఆరోపణ
- ఉట్నూరు పోలీసులకు ఫిర్యాదు చేసిన ఆత్రం సుగుణ



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదయింది. మూసీ ప్రాజెక్టుపై కేటీఆర్ విమర్శల నేపథ్యంలో కాంగ్రెస్ నాయకురాలు ఆత్రం సుగుణ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ప్రభుత్వంపై కేటీఆర్ అసత్య ఆరోపణలు చేస్తూ బద్నాం చేసే ప్రయత్నాలు చేస్తున్నారని ఫిర్యాదు చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.ఖానాపూర్ నియోజకవర్గంలోని ఉట్నూరు పోలీస్ స్టేషన్‌లో ఈ కేసు నమోదయింది. మూసీ ప్రాజెక్టు లక్షన్నర కోట్ల రూపాయల కుంభకోణమని, అందులో రూ.25 వేల కోట్లు ఢిల్లీకి పంపుతున్నారని కేటీఆర్ సంచలన ఆరోపణలు చేశారు. ఈ ఆరోపణలపై ఆమె ఫిర్యాదు చేశారు. ఆత్రం సుగుణ 2024 లోక్ సభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసి బీజేపీ అభ్యర్థి గోడం నగేశ్ చేతిలో 90 వేల పైచిలుకు ఓట్ల మెజార్టీతో ఓడిపోయారు.

## ఏపీలో జిల్లాలకు ఇన్చార్జి మంత్రులను నియమించిన చంద్రబాబు...



విజయనగరం జిల్లాకు అనిత
మన్యం, కోనసీమ జిల్లాలకు అచ్చెన్నాయుడు
ఏలూరు జిల్లాకు నాదెండ్ల మనోహర్

ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు పాలనలో దూకుడు పెంచుతున్నారు. ఇందులో భాగంగా ఈరోజు రాష్ట్రంలోని అన్ని జిల్లాలకు ఇన్చార్జి మంత్రులను నియమించారు.

### జిల్లాల వారీగా ఇన్చార్జి మంత్రులు వీరే

శ్రీకాకుళం - కొండపల్లి శ్రీనివాస్
విజయనగరం - వంగలపూడి అనిత
పార్వతీపురం మన్యం, కోనసీమ జిల్లాలు - అచ్చెన్నాయుడు
విశాఖపట్నం - డోలా బాలవీరాంజనేయ స్వామి
అల్లూరి - గుమ్మడి సంధ్యారాణి
అనకాపల్లి - కొల్లు రవీంద్ర
కాకినాడ - పి నారాయణ
తూర్పుగోదావరి - నిమ్మల రామానాయుడు
పశ్చిమగోదావరి, పల్నాడు జిల్లాలు - గొట్టిపాటి రవికుమార్
ఏలూరు - నాదెండ్ల మనోహర్
కృష్ణా - వాసంశెట్టి సుభాష్
ఎన్టీఆర్ - సత్యకుమార్ యాదవ్
గుంటూరు - కందుల దుర్గేశ్
బాపట్ల - కొలుసు పార్థసారథి
ప్రకాశం - ఆనం రామనారాయణరెడ్డి
నెల్లూరు - మహ్మద్ ఫరూఖ్
కర్నూలు - నిమ్మల రామానాయుడు
నంద్యాల - పయ్యావుల కేశవ్
అనంతపురం - టీజీ భరత్
తిరుపతి, శ్రీ సత్యసాయి జిల్లాలు - అనగాని సత్యప్రసాద్
కడప - ఎస్ సవిత
అన్నమయ్య - బి.సి. జనార్దన్ రెడ్డి
చిత్తూరు - రాంప్రసాద్ రెడ్డి

## ఐఏఎస్ లకు చుక్కెదురు..

- సొంత రాష్ట్రాల క్యాడర్ లకు పలువురు ఐఏఎస్ ల బదిలీ
- క్యాట్ ను ఆశ్రయించిన ఆమ్రపాలి, వాకాటి కరుణ, వాణీ ప్రసాద్, సృజన
- నేడు ఐఏఎస్ ల పిటిషన్లను విచారించిన క్యాట్
- డీవోపీటీ ఉత్తర్వులపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు నిరాకరణ

-మిగతా2లో



తెలంగాణ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)
తాము ప్రస్తుతం విధులు నిర్వర్తించే చోటే కొనసాగించేలా ఉత్తర్వులు ఇవ్వాలంటూ కేంద్ర పరిపాలన ట్రైబ్యునల్ (క్యాట్)ను ఆశ్రయించిన తెలంగాణ, ఏపీ ఐఏఎస్ అధికారులకు చుక్కెదురైంది. వారి పిటిషన్లపై మధ్యంతర ఉత్తర్వులు ఇచ్చేందుకు క్యాట్ నిరాకరించింది.

గతంలో ఏపీకి కేటాయించినా ఇంకా తెలంగాణలోనే విధులు నిర్వర్తిస్తున్న ఆమ్రపాలి, వాణీప్రసాద్, వాకాటి కరుణ... తెలంగాణకు కేటాయించినా ఏపీలో విధులు నిర్వర్తిస్తున్న సృజనను తమ సొంత క్యాడర్ రాష్ట్రాలకు వెళ్లాల్సిందిగా ఇటీవల డీవోపీటీ ఆదేశాలు ఇచ్చింది. అయితే, డీవోపీటీ ఆదేశాలను సవాల్ చేస్తూ పై నలుగురు ఐఏఎస్ లు క్యాట్ లో పిటిషన్లు దాఖలు చేశారు. డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వాలని క్యాట్ ను కోరారు.

ఈ పిటిషన్లపై క్యాట్ నేడు విచారణ చేపట్టింది. ఐఏఎస్ అధికారుల తరపున న్యాయవాదులు వాదనలు వినిపించారు. డీవోపీటీ ఉత్తర్వులు రద్దు చేయాలని కోరుతున్నామని వారు క్యాట్ కు విన్నవించారు. ఈ నెల 16న రిలీవ్ కావాలని డీవోపీటీ ఆదేశాలు ఇచ్చిందని, అయితే, హైకోర్టు ఆదేశాల మేరకు ఐఏఎస్ ల అభ్యర్థనను డీవోపీటీ పరిశీలించాలని న్యాయవాదులు కోరారు.

## మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిసిన మాజీ కాటన్ బోర్డు డైరెక్టర్



ఆళ్లగడ్డ అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్
ఆళ్లగడ్డ కు చెందిన మాజీ కాటన్ బోర్డు డైరెక్టర్ సి.పి శ్రీనివాసరెడ్డి మంగళవారం విజయవాడలోని టీడీపీ పార్టీ కార్యాలయంలో మంత్రి లోకేష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి లోకేష్ ఆళ్లగడ్డకు సంబంధించిన సమస్యలను శ్రీనివాసరెడ్డిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా కాటన్ బోర్డు డైరెక్టర్ సిపి శ్రీనివాసరెడ్డి కూడా కొన్ని సమస్యలను మంత్రి లోకేష్ దృష్టికి తీసుకుని వెళ్లారు.



## జీవి మాల్ దసరా బంపర్ విజేత శాంతి సాగర్.

2లో

మారుతి వ్యాగనర్ కారు బహుమతి.

## ఎంత పని చేశావ్ తల్లి?

- భర్త సరిగా చూడడం లేదని పిల్లలకు కూల్‌డ్రింక్‌లో ఎలుకల మందు కలిపి ఇచ్చిన మహిళ
- తాను కూడా తాగి ఆత్మాహత్యాయత్నం
- ఇద్దరు చిన్నారులు మృతి.. ప్రాణాలతో బయటపడిన తల్లి
- కుమ్ముందానివానిపేటలో విషాదం

5లో

సంతబొమ్మాళి,రిపబ్లిక్ న్యూస్



## రాజ్‌నాథ్ సింగ్ కాళ్లు మొక్కిన బండి సంజయ్




- రాడార్ శంకుస్థాపన కార్యక్రమం కోసం వచ్చిన రాజ్‌నాథ్ సింగ్
- హైదరాబాద్‌కు చేరుకున్న కేంద్రమంత్రికి బీజేపీ నేతల ఘన స్వాగతం
- శాలువా కప్పి సన్మానించిన బండి సంజయ్

2లో



సీఎం రేవంత్ రెడ్డిని ఈ రోజు మంత్రి సురేఖ కలిశారు. అనవసర వివాదాల జోలికి పోవొద్దని సురేఖకు సీఎం వార్నింగ్ ఇచ్చినట్లు సమాచారం. మీ వల్ల నేను ఇబ్బంది పడుతున్నానని కూడా అన్నట్లు తెలుస్తోంది. ఇంకోసారి ఇలా జరిగితే బాగుండదంటూ సీఎం స్పష్టం చేసినట్లు సమాచారం.

# అక్క.. కొంచెం తగ్గు



వివరాలు 2లో

తెలంగాణ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్)

# ఆళ్లగడ్డ పట్టణంలో పోలీసుల కవాతు..



**ఆళ్లగడ్డ అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్** ఆళ్లగడ్డ పట్టణంలోని టీ బి రోడ్డు మెయిన్ బజార్ నాలుగు రోడ్ల సెంటర్ కూడళ్లలో మంగళవారం సాయంత్రం టౌన్ సిఐ చిరంజీవి ఆధ్వర్యంలో పోలీసులు కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా టౌన్ సిఐ చిరంజీవి మాట్లాడుతూ ప్రజలకు ఏ సమస్యలు ఉన్న పోలీసు శాఖ యంత్రాంగం అండగా నిలుస్తుందని చట్టాన్ని ఎవరు కూడా తమ చేతిలోకి తీసుకోకుండా ఏమైనా సమస్యలు ఉంటే పోలీసుల దృష్టికి తీసుకుని రావాలని సీఐ చిరంజీవి సూచించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ఎస్ఐలు షేక్ నగీన, జయప్ప, రూరల్ ఎస్సై హరి ప్రసాద్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఐఏఎస్ లకు చుక్కెదురు...

డీవోపీటీ నేరుగా నిర్ణయం తీసుకోకుండా, ఏక సభ్య కమిటీని నియమించిందని, కానీ, ఐఏఎస్ ల కేటాయింపుపై నిర్ణయాధికారం డీవోపీటీకే ఉంటుందని వారు స్పష్టం చేశారు. అలాంటప్పుడు ఏక సభ్య కమిటీ సిఫారసును డీవోపీటీ ఎలా అమలు చేస్తుందని న్యాయవాదులు ప్రశ్నించారు.

ఏక సభ్య కమిటీ డీవోపీటీకి ఇచ్చిన నివేదికను ఐఏఎస్ లకు ఇవ్వలేదని వారు క్యాట్ దృష్టికి తీసుకెళ్లారు. కమిటీ నివేదికను ఐఏఎస్ అధికారులకు ఇవ్వకుండానే డీవోపీటీ ఉత్తర్వులు ఇచ్చిందని ఆరోపించారు.

ఈ వాదనలు విన్న క్యాట్ ఆసక్తికర వ్యాఖ్యలు చేసింది. వరదల కారణంగా ఏపీలో ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు పడుతున్నారని, అలాంటప్పుడు ఏపీకి వెళ్లి వరద ప్రాంతాల్లో ప్రజలకు సేవ చేయాలని లేదా? అని సూటిగా ప్రశ్నించింది.

డీవోపీటీ ఏక సభ్య కమిటీని నియమించినప్పుడే ఐఏఎస్ లు ఎందుకు స్పందించలేదని నిలదీసింది. ఎందుకు ధిక్కరణ పిటిషన్ దాఖలు చేయలేదని క్యాట్ ప్రశ్నించింది. ఇలాంటి పరిస్థితుల్లో డీవోపీటీ ఆదేశాలపై మధ్యంతర ఉత్తర్వులు ఇవ్వలేమని స్పష్టం చేసింది.

## అక్కా.. కొంచెం తగ్గు

వరుస వివాదాల అనంతరం మంత్రి కొండా సురేఖ ఈ రోజు సీఎం రేవంత్ రెడ్డిని జూబ్లీహిల్స్ లోని ఆయన నివాసంలో కలిశారు. సీఎం ఆదేశాలతోనే ఈ రోజు సురేఖ భేటీ అయినట్లు తెలుస్తోంది. ఈ భేటీలో రేవంత్ రెడ్డి సురేఖకు క్లాస్ తీసుకున్నట్లు తెలుస్తోంది. అక్కా తొందరపడకు.. కొంచెం స్పీడ్ తగ్గించు అని చెప్పినట్లు సమాచారం. నాగార్జున ఫ్యామిలీ, సమంత విడాకుల అంశంపై చేసిన కామెంట్స్ ను రేవంత్ తప్పుపట్టినట్లు తెలుస్తోంది. ఇలాంటి వ్యాఖ్యలతో పార్టీ, ప్రభుత్వానికి ఇబ్బంది వస్తుందని వివరించినట్లు కాంగ్రెస్ పార్టీలో చర్చ సాగుతోంది.

**నేను ఇబ్బంది పడుతున్నా..**

మీ వ్యాఖ్యల వల్ల నేను ఇబ్బంది పడాల్సిన పరిస్థితి ఎదురైందని సురేఖతో రేవంత్ అన్నట్లు తెలుస్తోంది. హైకమాండ్ కూడా సీరియస్ అయిన విషయాన్ని సురేఖకు చెప్పినట్లు సమాచారం. ఇంకోసారి ఇలా మాట్లాడొద్దని స్పష్టం చేసినట్లు చర్చ సాగుతోంది. పరకాల నియోజకవర్గంలో వర్గ విభేదాలపై కూడా రేవంత్ సీరియస్ అయినట్లు తెలుస్తోంది. పోలీస్ స్టేషన్ కు వెళ్లి సీఐ కుర్చీలో కూర్చొని వార్నింగ్ ఇవ్వడంపై ఫైర్ అయినట్లు సమాచారం. ఇలాంటి ఘటనల ద్వారా ప్రజల్లోకి తప్పుడు సంకేతాలు వెళ్తాయని అన్నట్లు వార్తలు వస్తున్నాయి.

**ఎమ్మెల్యే పనుల్లో వేలు పెట్టొద్దు..**

అక్కడ ఎమ్మెల్యే పనుల్లో వేలు పెట్టవద్దని రేవంత్ అన్నట్లు తెలుస్తోంది. ఏమైనా ఇబ్బందులు ఉంటే తన వద్దకు రావాలని సూచించినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతోంది. అనంతరం నేడు అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రేవంత్ రెడ్డితో కలిసి సురేఖ నివాళులర్పించారు. ఈ భేటీలో ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి తో పాటు సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## రాజ్‌నాథ్ సింగ్ కాళ్లు మొక్కిన బండి సంజయ్

కేంద్ర సహాయమంత్రి, తెలంగాణ బీజేపీ సీనియర్ నేత బండి సంజయ్ కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ కాళ్లు మొక్కారు. వికారాబాద్ జిల్లా దామగుండం రిజర్వ్ ఫారెస్ట్‌లో రాడార్ శంకుస్థాపన కార్యక్రమం కోసం రాజ్‌నాథ్ సింగ్ వచ్చారు.

హైదరాబాద్ చేరుకున్న కేంద్ర రక్షణ శాఖ మంత్రికి కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బండి సంజయ్ ఘన స్వాగతం పలికారు. కిషన్ రెడ్డి పుష్పగుచ్ఛం ఇచ్చి స్వాగతం పలికారు. కేంద్రమంత్రికి శాలువా కప్పిన బండి సంజయ్.. అంతకుముందు ఆయన పాదాలను తాకారు.

## పల్లెల అభివృద్ధికి ప్రభుత్వం కృషి

**ప్రసాదంపాడు/ ఉంగుటూరు/ జంక్షన్ రూరల్, అక్టోబరు అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్:** సంక్షేమ పథకాలు ఒక్కొక్క టిగా అమలు చేస్తూనే గ్రామాల అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంక ట్రావు అన్నారు. మంగళవారం రామవరప్పాడులో రూ.37 లక్షల వ్యయంతో సీసీ రోడ్డుకు, ఎనికే పాడులో రూ.1.03 కోట్లతో మూడు సీసీరోడ్లకు, పంచాయతీ నిధులు రూ.18.50 లక్షలతో సీసీరోడ్డు, నిడమానూ రులో రూ. 25 లక్షలతో సీసీ రోడ్డు, గూడ వల్లిలో రూ. 10 లక్ష లతో సీసీ రోడ్డు, డ్రెయినేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షుడు జీ. బాబూరావు, జనసేన గన్నవరం నియోజకవర్గ ఇన్‌చార్జి చలమ లశెట్టి రమేష్, స్థానిక నాయకులు గూడవల్లి నర్సయ్య, సర్నాల బాలాజీ, కొల్లా ఆనంద్, అద్దేపల్లి సాంబశివరావు, నబిగాని కొండ, పట్టపు చంటి, కొంగన రవి, రాజా, అరుణ, తుపాకుల శివలీల, కోనేరు శివరామకృష్ణ, రాచర్ల పూర్ణచంద్రరావు, కోనేరు వెంకటనారాయణ, కృష్ణ, బండి వెంకట్రావు, మాదల నాని బాబు, అరవపల్లి రమేష్ పాల్గొన్నారు.

**పెదఅవుటపల్లి, పొట్టిపాడులో..**

ఉంగుటూరు మండలంలోని పెదఅవుటపల్లి, పొట్టిపాడు గ్రామాల్లో మంగళవారం పల్లెపండుగ కార్యక్రమం కోలాహలంగా జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొన్న యార్లగడ్డ పెదఅవుటపల్లిలో 80లక్షల వ్యయంతో నిర్మించనున్న రెండు సీసీరోడ్లు, పొట్టిపాడులో 27.90లక్షల వ్యయంతో 750మీటర్ల బీటీ రోడ్డు నిర్మాణపనులకు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల టీడీపీ అధ్యక్షులు మున్నా రామకృష్ణ, ఈసరి రవికుమార్, పార్టీ కార్యదర్శులు కుందేటి చంద్రశేఖర్, కర్నాటి మణికంఠ, మండల పార్టీ అధ్యక్ష, కార్యదర్శులు ఆరుమళ్ల వెంకటకృష్ణారెడ్డి, ఆళ్ల హనోక్, నాయకులు కొండేటి వెంకటేశ్వరరావు, కొండేటి ఏడుకొండలరావు, మూల్పూరి సాయికళ్యాణి, యార్లగడ్డ విజయ్‌బాబు, అట్లూరి నాని, కడియాల శ్రీను, కడియాల బాబు, గూడపాటి వెంకటేశ్వరరావు, గుడ్డేటి సుధాకర్, పామర్తి నాని, కాండ్రు రమేష్, కాండ్రు జానేషు పాల్గొన్నారు.

**బండారుగూడెం, వీరవల్లి, ఉమామహేశ్వరపురంలో..**



బండారుగూడెం, వీరవల్లి, ఉమామహేశ్వరపురం గ్రామాల్లో ఉపాధిహామీ నిధుల ద్వారా చేపట్టిన వివిధ అభివృద్ధి పనులకు మంగళవారం ఆయన శంకుస్థాపన చేశారు. బండారుగూడెంలో రూ.17లక్షల వ్యయంతో 285మీటర్ల సీసీ రహదారులు, కోడూరు పాడులో రూ.19లక్షల వ్యయంతో 300మీటర్ల సీసీ రహదారులు, వీరవల్లిలో రూ.38లక్షల వ్యయంతో శాలివాహన కాలనీ ప్రధాన రహదారి, ఆర్‌పీహెచ్ కాలనీల్లో సీసీ రహదారుల నిర్మాణానికి ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ అమ్మాజీ, సబిత, పిల్లా అనిత, టీడీపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు.

# పదవ తరగతిలో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు కావాలి

**ఉత్తమ ఉపాధ్యాయుల తో పదవ తరగతి విద్యార్థులకు**

**వర్చువల్ బోధనకు తగిన ఏర్పాట్లను చేయండి**

**జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా**





**కర్నూల్ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో ఈ విద్యా సంవత్సరంలో పదవ తరగతి లో ప్రతి విద్యార్థి ఉత్తీర్ణులు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి. రంజిత్ బాషా విద్యాశాఖ అధికారులను ఆదేశించారు.

మంగళవారం నగరంలోని దామోదరం సంజీవయ్య స్మారక మున్సిపల్ కార్పొరేషన్ ఉన్నత పాఠశాలను కలెక్టర్ సందర్శించి, విద్యార్థులతో సంభాషించారు.. అనంతరం ఉపాధ్యాయులతో సమావేశమై బోధన, పిల్లల సామర్థ్యం, ఉత్తీర్ణత తదితర అంశాల గురించి కలెక్టర్ చర్చించారు.

జిల్లా కలెక్టర్ ముందుగా పాఠశాల ఆవరణంలోని బాల బాలికలతో సంభాషిస్తూ, భోజనం చేశారా ? మెనూ ప్రకారం మీకు భోజనం అందజేస్తున్నారా, నాణ్యమైన భోజనం అందిస్తున్నారా లేదా అని ప్రశ్నించారు.మెనూ ప్రకారం భోజనం అందజేస్తున్నారని పిల్లలు సమాధానమిచ్చారు.పాఠశాలలో లైబ్రరీ ఉందా అని కలెక్టర్ ప్రధానోపాధ్యాయుడిని అడిగి తెలుసుకున్నారు. అనంతరం కలెక్టర్ పాఠశాల ఉపాధ్యాయులతో సమావేశమయ్యారు. పాఠశాలకు వచ్చే పిల్లల హాజరు ఏ విధంగా తీసుకుంటున్నారు, ఒకవేళ వారు పాఠశాలకు హాజరు కాకపోతే ఎందుకు రాలేదు అనే కారణాలను అడిగి తెలుసుకుం టున్నారా లేదా అని కలెక్టర్ ఆరా తీశారు. ఈ సంవత్సరం నిర్వహించిన పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో ఏ సబ్జెక్టు లో ఎంత మంది పాస్ అయ్యారని టీచర్స్ ను అడిగి తెలుసుకున్నారు.ప్రస్తుతం పదవ తరగతి చదివే విద్యార్థులతో పాటు ఫెయిల్ అయిన వారు కూడా పాస్ అయ్యేలా తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.

జిల్లాలో పదవ తరగతి విద్యార్థులకు ఉత్తమ ఉపాధ్యాయుల తో పాఠ్యాంశాలు బోధించేందుకు వర్చువల్ పద్ధతిలో ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ డిఈఓను ఆదేశించారు. వర్చువల్ క్లాస్ రూమ్స్ ఏర్పాటు, బాగా బోధించే ఉపాధ్యాయులను ఎంపిక చేయాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రతి విద్యార్థి పదవ తరగతి పరీక్షల్లో కచ్చితంగా పాస్ అయ్యేలా బోధన ఉండాలని కలెక్టర్ సూచించారు. పాఠశాలల్లో పదవ తరగతి విద్యార్థులకు బోధించే ఉపాధ్యాయులకు ప్రత్యేకంగా షెడ్యూల్ రూపొందించి అమలు చేయాలని కలెక్టర్ సూచించారు..ప్రాథమిక పాఠశాల స్థాయి నుండే విద్యార్థులు చదవడం,రాయడం వంటి కనీస నైపుణ్యాలు సాధించే విధంగా బోధనా పద్ధతులు ఉండాలని ఈ సందర్భంగా కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు.సమావేశంలో ఉపాధ్యాయులు, మున్సిపల్ కమీషనర్ ఎస్.రవీంద్రబాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, డిఈఓ శామ్యూల్, కర్నూల్ అర్బన్ తహసీల్దార్ వెంకటలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పొదుపు సంఘాలకు మంచి రోజులు




పేదరిక నిర్మూలన, తద్వారా సమ్మిళిత వృద్ధి సాధనకు ప్రభుత్వాలు పలు పథకాలను ప్రవేశపెడుతూనే ఉన్నాయి. వీటిలో సూక్ష్మరుణ సాయం గ్రామ స్వయంసహాయక సంఘాలకు అందించడం ఒకటి. ఈ సంఘాలు 10%–%15 మంది మహిళలతో ఏర్పడ్డ ఒక సమూహం. పొదుపు సంఘాలని కూడా వీటిని అంటారు. తొలుత ఈ సంఘ సభ్యులు వీరు పొదుపు చేసుకున్న సొమ్ము నుంచి అవసరాన్ని బట్టి అంతర్గత రుణాలు తీసుకుంటారు. ఈ సభ్యుల నెలవారీ పొదుపు, అంతర్గత రుణాల చెల్లింపులు, సమావేశాల ఏర్పాటు తీరు, బుక్ కీపింగ్ వంటివి సవ్యంగా ఉంటే మొదటిసారి బ్యాంకు మితంగా సంఘం పేరుతో మంజూరు చేస్తుంది. ఈ అప్పును సంఘం క్రమం తప్పకుండా చెల్లిస్తే, ప్రభుత్వమే వడ్డీలో కొంత భాగాన్ని లేదా పూర్తి వడ్డీని వారి తరఫున బ్యాంకుకు చెల్లిస్తుంది. గత ప్రభుత్వం నీరుగార్చిన 'ఉన్నతి' పథకాన్ని పునః ప్రారంభించి, దానిని తిరిగి పి.ఎం అజయ్ పథకానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇటీవల అనుసంధానించడం, తద్వారా ఎస్సీ, ఎస్టీ మహిళల వడ్డీ భారం రాష్ట్ర ప్రభుత్వమే భరించేలా చేయడం దీనికి ఒక చక్కటి ఉదాహరణ.బ్యాంకు రుణాలతోను, అంతర్గత రుణాలతోను మహిళలు చిరువ్యాపారాలు చేస్తూ, కుటుంబాన్ని పోషిస్తూ, పిల్లలను విద్యావంతులుగా తీర్చిదిద్దుతున్నారు. కొంతమంది భారీ స్థాయిలో ఉమ్మడిగా ఉత్పత్తి కార్యకలాపాలు చేపడుతూ మరికొంతమందికి ఉపాధి కల్పిస్తున్నారు. తమ ఉత్పత్తులను సంతలు, రైతు బజార్లు, డ్వాక్రా బజార్లు, ఎగ్జిబిషన్లు, ఇళ్ల వద్ద అమ్ముతున్నారు. మరికొంతమంది తమ ఉత్పత్తులను విదేశాలకు ఎగుమతి చేస్తూ విశేష లాభాలు ఆర్జిస్తున్నారు.

మహిళలు సొంతంగా ఎదగడానికి డీఆర్‌డీఏ%–% వెలుగు శాఖ ఆదాయాన్ని సృష్టించే పలు వ్యాపార కార్యక్రమాలను చేయిస్తుంది. నూతన సంవత్సరానికి పూలబొకేలు, కోవెళ్లకు పూలదండలు, ఇతర సామాగ్రి తయారీ చేసి రాబడి పొందేలా శిక్షణ ఇస్తుంది. భోగి పండగకు పిడకల తయారీతో పాటు సీజనల్ వ్యాపారాలతో మహిళలు ఆర్థికంగా ఎదగాలనేది ప్రభుత్వ లక్ష్యం. కొందరు ఈ విధంగా సంపాదించిన ఆదాయంతో నవీన గృహోపకరణాలను కొనుగోలు చేస్తూ జీవన ప్రమాణాలను మెరుగుపరచుకుంటున్నారు. ఈ సంఘాల వల్ల నిరక్షరాస్యులు అక్షరాస్యులయ్యారు. గతంలో ఉమ్మడి రాష్ట్రంలో దీపం పథకంతో వీరు లబ్ధి పొందడమే కాకుండా జన్మభూమి, ఇసుకరేవుల నిర్వహణ, ధాన్యం కొనుగోలు వంటి వాటిలో చురుకుగా పాల్గొనేవారు. తాజాగా ఎల్ఈడీ బల్బుల తయారీ, డ్రోన్ల వినియోగం%–% రిపేర్లు, ప్లంబింగ్ పనులు వంటి వాటిలో శిక్షణ తీసుకుని ఆదాయం పొందుతున్నారు. చాలా స్కూళ్లలో పిల్లలకు అల్పాహారం, మధ్యాహ్న భోజన తయారీ వంటివి మహిళలే నడుపుతున్నారు. కొవిడ్ కాలంలో ప్రభుత్వ ఉత్తర్వుల మేరకు మాస్కులు, శానిటైజర్లు వంటివి ఈ గ్రూపులే సరఫరా చేశాయి. దేశవ్యాప్తంగా 26,312 గ్రూపులు రేషన్‌షాపులు నిర్వహిస్తున్నాయి. ఇటీవల బుడమేరు వరద బాధితులకు అక్షయపాత్ర సంస్థ తరఫున ఆహార ప్యాకింగుకు ఈ మహిళలు రాత్రింబవళ్లు ఉచితంగా సేవలందించారు. ఏయే గ్రామీణ ప్రాంతాల్లో ఈ సంఘాలు విజయవంతంగా నడుస్తున్నాయో, అక్కడ పేదరికం తగ్గింది. వడ్డీవ్యాపారుల బెడద పూర్తిగా పోయింది. ఇటీవల జరిగిన జి%–%20 సమావేశంలో మహిళా భాగస్వామ్య అభివృద్ధిని దేశాలు తమ నాలుగు ప్రాధాన్యతల్లో ఒకటిగా చేర్చడం గమనార్హం.ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికల హామీ మేరకు ప్రభుత్వం అధికారం చేపట్టిన రెండు నెలల్లోనే డ్వాక్రా రాయితీ రుణాలపై కీలక ముందడుగు వేసింది. జీవనోపాధి కల్పనకు కేంద్ర పథకం 'పి.ఎం అజయ్'ను అనుసంధానించి డ్వాక్రా సంఘాలలోని ఎస్సీ మహిళలకు 50 శాతం లేదా గరిష్ఠంగా 50 వేలు రాయితీ రుణాలివ్వనుంది. ఇందులో భాగంగా లక్ష నుంచి మూడు లక్షల వరకు రుణాన్ని అందించనుంది. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన డ్వాక్రా మహిళల ఆర్థిక స్వావలంబనకు రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటివరకు వారికిచ్చే సున్నా వడ్డీ రుణాల పరిమితిని రెండు నుంచి ఐదు లక్షలకు పెంచడం గమనార్హం. ఇంకోపక్క ప్రభుత్వం ఈ సంఘాలను స్వయం ఉత్పత్తి వ్యాపార కేంద్రాలుగా మార్చే దిశగా అడుగులు వేస్తోంది. ఈ సంఘాల ద్వారా చెత్త నుంచి బయోగ్యాస్ ఉత్పత్తి చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. ఈ విధంగా ఏపీ సర్కారు గ్రామీణ మహిళలను వాళ్ల కాళ్లపై ఆర్థికంగా నిలబడేలా, వారికి ఆర్థిక భరోసా కల్పించేలా పలు చర్యలు ప్రారంభించింది.

## ఓటరు దేవుళ్లు, ప్రజాస్వామ్య పూజారులు

ఎన్నికలలో ఒక అభ్యర్థిగా పోటీ చేయడం చాలా కఠోరమైన పని. శ్రద్ధగా శ్రమించవలసి వున్నది. అయితే ఆ పోటీ, వేసిన బాటలో నడవడం వంటిదే. ఒక అభ్యర్థి తరఫున ఒక ఎన్నిక ప్రక్రియను నిర్వహించడం ఒక కఠినమైన, చిక్కుతో కూడిన బాధ్యత. ఆ విధి నిర్వహణకు ప్రావీణ్యముండాలి. రాష్ట్ర స్థాయి ఎన్నికలను పర్యవేక్షించడం, ఒక రాజకీయ పార్టీ తరఫున ఆ రాష్ట్ర శాఖ వ్యవహారాల ఇన్‌ఛార్జిగా ఉండడమనేది ఒక సంక్లిష్ట కర్తవ్యం. ఆ కర్తవ్య పాలన వివిధ వ్యవహారాలతో ముడివడి ఉంటుంది. దీక్షాదక్షతలు, క్లిష్ట పరిస్థితులను చక్క బెట్టగల చాకచక్యం ఎంతైనా అవసరం. ఎన్నికలు ఒక నిర్ణయాత్మక ఫుట్‌బాల్ మ్యాచ్ వంటివి. అందులో ఒక జట్టు కోచ్ విజేత అవుతాడు. ప్రత్యర్థి జట్టు కోచ్ పరాజితుడు అవుతాడు. ఏ ఎన్నికలలోనైనా ఒక రాజకీయ పక్షం గెలవడమో లేదా ఓడిపోవడమో జరుగుతుంది. ఒక రాజకీయ పార్టీ ఎన్నికలలో పరాజయం పాలయిన సందర్భాలు విజయం సాధించిన పర్యాయాల కంటే అధికంగా ఉంటే అందుకు కారణమైన పరిస్థితులను ప్రశాంతంగా పునరావలోకనం చేసుకోవాలి. ఎక్కడ సరైన నిర్ణయం తీసుకున్నాం, ఎక్కడ తప్పు చేశామో నిష్పాక్షికంగా పరీక్షించుకోవాలి. ఎన్నికల యోధుడుగా నా కథ 1984 లోక్‌సభ ఎన్నికలలో నా అభ్యర్థిత్వంతో ఆరంభమయింది. దరిమిలా నేను మొత్తం ఎనిమిది పర్యాయాలు లోక్‌సభకు పోటీ చేశాను. ఏడు సార్లు గెలిచాను. నేను పోటీ చేసిన ఎన్నికలకు ముందు, ఆ తరువాత ఎన్నో ఎన్నికలను నిర్వహించాను. ఇప్పటికీ నా సొంత జిల్లాలో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల వ్యవహారాలను పర్యవేక్షిస్తున్నాను.

ఈ నాలుగు దశాబ్దాల కాలంలో ఎన్నికల భారతంలో ఎన్నో మార్పులు. అప్పటికీ ఇప్పటికీ ఎంతో తేడా. అప్పట్లో పార్టీ అభ్యర్థి తరఫున ఆ పార్టీ అధినేత నియోజకవర్గానికి ఇలా వచ్చి ఓటర్లకు ముఖం చూపించి అలా వెళ్లిపోతే చాలు గెలుపు ఖాయం. ఇలా విజయాన్ని సులువుగా దక్కించుకునే అభ్యర్థులూ చాలా మంది ఉండేవారు. పార్టీ అగ్రనాయకులు బహిరంగ సభల్లో ఓటర్ల నుద్దేశించి క్లుప్తంగా ప్రసంగించినా అభ్యర్థికి తప్పక విజయం సిద్ధించేది. తాము అభిమానించే నాయకుని భావభంగిమలను చూసి సంతృప్తిపడే ఓటర్లు అసంఖ్యాకంగా ఉండేవారు. ఆ సంతృప్తితో ఆ నాయకుడు చెప్పిన అభ్యర్థిని ఎన్నుకోవడానికి సందేహించేవారు కాదు. ఇటువంటి పరిస్థితి ఇంకెంత మాత్రం లేదు. ఒకప్పుడు ఒక అభ్యర్థి ఒక కులపెద్ద లేదా కులపెద్దల మద్దతు సమకూర్చుకునేవాడు. అది చాలు ఆ కులానికి చెందిన ఓటర్లలో అత్యధికుల ఓట్లను స్వాయత్తం చేసుకునేందుకు. కుల అభిమానం అలా పనిచేసేది. మరి అటువంటి మద్దతును అభ్యర్థులు ఇప్పుడూ సాధించుకుంటున్నారా? లేదు, అ సులభ పరిస్థితి ఇంకెంత మాత్రం కొనసాగడం లేదు. కాలం మారింది, సందేహం లేదు. ఒకప్పుడు ఒక రాజకీయ పక్షం తన సంకల్పాలు, వాగ్దానాల గురించి వివరించే మేనిఫెస్టో (ఎన్నికల ప్రణాళిక) అనవసర వ్యవహారంగా ఉండేది. ఇప్పుడా? అలా కానే కాదు. 'కథనం' (ముఖ్యంగా ఒక నాయకుడు ఉత్తమ పురుషలో మాట్లాడుతూ శ్రోతలను ఉర్రూత లూగించే నాటకీయ వచో వైభవం) ప్రాధాన్యాన్ని రాజకీయ పార్టీలు కనుగొనని కాలం ఒకటి ఉండేది. అయితే ఇప్పుడు ఆ మాట తన అనేకానేక అర్థ /భావ భేదాలతో ఈ కాలం ఎన్నికలను అపరిమితంగా ప్రభావితం చేస్తోంది. నాడు ఎన్నికల ఉపకరణాలుగా ఉన్న మెగా ఫోన్‌లు, మైక్రో ఫోన్‌లు, కరపత్రాలు, జెండాలు, పూలమాలలు నేడు పూర్తిగా కాలం చెల్లినవై పోయాయి. సామాజిక మాధ్యమాలు, టెలివిజన్ వాణిజ్య ప్రకటనలు, నకిలీ వార్తలు, పెయిడ్ న్యూస్ మొదలైనవి నేటి ఎన్నికల ప్రధాన, ప్రభావదాయక ఉపకరణాలుగా ఉన్నాయి. కొన్ని వార్తా పత్రికలు చిత్తశుద్ధి, వృత్తి ధర్మ నిబద్ధత, నైతిక నిష్ఠతో వ్యవహరిస్తున్నాయి. ఇదే మన ప్రజాస్వామ్యానికి కొండంత రక్ష. అయితే రాబోయే పది సంవత్సరాలలో ఎన్నికల వ్యవహారాలలో వార్తా పత్రికలు పూర్తిగా అనవసరమైపోవచ్చని నేను భావిస్తున్నాను. భయపడుతున్నాను కూడా. ఎన్నికల భారతంకు నేను ఐదు దశాబ్దాలకు పైగా ప్రత్యక్ష సాక్షిగా ఉన్నాను. ఎన్నో నాటకీయ మార్పులు, మరెన్నో విచిత్ర పరిణామాలు సంభవించాయి. వాటిలో కొన్ని మాత్రమే స్థిరమైనవి, నిరంతరమైనవి, శాశ్వతమైనవి సూక్ష్మ వ్యత్యాసాలు, నాజూకు మార్పులతో సుమా! ఒక రాజకీయ పక్షానికి, ఆ మాటకొస్తే అధికారం కోసం పోటీపడే ఏ రాజకీయ పక్షం అయినా నిభాయించుకు రావాల్సిన నిరంతర ప్రాధాన్యమున్న వ్యవహారాలు కొన్ని ఉన్నాయి. అవేమిటో వివరంగా చూద్దాం. తొలుత ప్రస్తావించవల్సింది నగర, జిల్లా, కింది స్థాయి కమిటీలు: ఒక రాజకీయ పక్షం జాతీయ అధిష్ఠాన వర్గం ప్రతి మూడు నెలలకు ఒకసారి సమావేశమవుతుంది. ఇది సరిపోతుందా? సరిపోదు గాక సరిపోదు. పార్టీ జాతీయ కార్యవర్గమే కాదు, నగర, జిల్లా, మండల, గ్రామ, వార్డు స్థాయి కమిటీలు కూడా నిర్దిష్ట కాల వ్యవధుల్లో క్రమబద్ధంగా సమావేశమవుతుండాలి. తమ పరిధిలోని ప్రజల వ్యవహారాలను సమీక్షిస్తుండాలి. మరింత స్పష్టంగా చెప్పాలంటే ఈ కమిటీలు ప్రతి రోజూ 24 గంటలూ ప్రజలకు సన్నిహితంగా ఉండి తీరాలి. మరి ఒక రాజకీయ పక్షం అనేక సంవత్సరాలుగా నగర, జిల్లా, కింది స్థాయి కమిటీలను నియమించని పక్షంలో ఆ పార్టీని ఏమనాలి? సదరు రాజకీయ పక్షం సంబంధిత రాష్ట్రంలో కేవలం ఒక భావనాత్మక పార్టీగా మాత్రమే ఉందని నేను అంటాను. సరైన భౌతిక అస్తిత్వం లేని పార్టీ ప్రజలకు ఎలా చేరువవుతుంది?

సమ్మిళిత విధానాలు, ఆచరణలు: కులమతాలు, ప్రాంతాలు, భాషలకు అతీతంగా ప్రతి భారతీయ పౌరునికీ తమ పార్టీలో సభ్యత్వానికి అర్హులు అనీ, పార్టీ సంస్థాగత సంఘాలలో అటువంటి అంతరాలకు తావులేనిరీతిలో అందరికీ ప్రాతినిధ్యం కల్పిస్తామని చెప్పని రాజకీయ పక్షం ఏదీ లేదు. అయితే వాస్తవమేమిటి? ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులను ఎంపిక చేయడంలో సామాజిక, ఆర్థిక, సాంస్కృతిక అంశాలను తప్పక పరిగణనలోకి తీసుకోవడం జరుగుతోంది. గెలవదగిన సత్తా ఉన్నదనే పేరుతో ప్రత్యర్థి వర్గం లేదా నిర్దిష్ట కులానికి చెందిన అర్హులైన అభ్యర్థులకు మొండిచెయ్యి చూపడం జరుగుతోంది! ఒక నిర్దిష్ట కులానికి చెందినవారు తమ పార్టీకి గట్టి మద్దతుదారులు అనీ, మరొక నిర్దిష్ట కులానికి చెందిన ఓటర్లు ప్రత్యర్థి పక్షం వైపు మొగ్గుతారనే పూర్వ భావనలు సరైన అభ్యర్థుల ఎంపికను తప్పుదోవ పట్టిస్తోంది. కేవలం ఒక కులానికి చెందిన వారినే ఎంపిక చేస్తూ మరో కులం వారిని పూర్తిగా ఉపేక్షించడం జరుగుతోంది. నష్టపోయేది ఎవరు? లాభపడేది ఎవరు? అసలు ఇటీవలి దశాబ్దాలలో ఎన్నికలపై కులం ప్రభావం గణనీయంగా బలహీనపడిందనేది నా అనుభవం. సరే మహిళా అభ్యర్థుల ఎంపిక విషయానికి వచ్చేసరికి గెలుపే గీటురాయిగా ప్రతి స్థానానికీ పురుష అభ్యర్థిని ఎంపిక చేసేందుకు ప్రాధాన్యమిస్తున్నారు. క్రమశిక్షణ లోపించిన పార్టీ ఏమి సాధించగలుగుతుంది? ఎన్నికల సమయంలో ప్రతి రాజకీయ పక్షంలోనూ క్రమశిక్షణ మటుమాయమైపోతోంది. అరాచకం ప్రబలుతోంది. పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థికి వ్యతిరేకంగా పని చేయడం సర్వసాధారణమైపోయింది. తిరుగుబాటు అభ్యర్థులు పెరిగిపోతున్నారు (వీరిలో కొందరు ప్రత్యర్థి వర్గం వారు నిలబెట్టినవారై ఉండడం కద్దు). ఈ పరిణామాలు ఇప్పుడు వెర్రితలలు వేస్తున్నాయి. పార్టీ విజయావకాశాలను తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. తిరుగుబాటు అభ్యర్థి గెలుచుకున్న ఓట్ల సంఖ్య అధికారిక అభ్యర్థిని మూడు లేదా నాలుగో స్థానానికి నెట్టివేస్తున్నాయి. కొండొకచో డిపాజిట్ గల్లంతవడానికీ కారణమవుతున్నాయి. ఎన్నికల సంఘం ప్రజలకు అందుబాటులో ఉంచిన సమాచారాన్ని నిశితంగా విశ్లేషిస్తే ఒక రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో తిరుగుబాటు అభ్యర్థుల కారణంగా ఒక పార్టీ అక్షరాలా 17 సీట్లను కోల్పోయింది.పోలింగ్ బూత్ స్థాయి కమిటీల ప్రాధాన్యాన్ని రాజకీయ పక్షాలు గుర్తించాయా? కొన్ని పార్టీలు మాత్రమే ఈ కమిటీల ప్రాధాన్యాన్ని గుర్తించాయి. పోలింగ్ బూత్ స్థాయిలో పార్టీ కార్యకలాపాలను సంఘటితం చేయడంలో ద్రావిడ పార్టీలు (డిఎంకె, అన్నాడిఎంకె) పథ నిర్దేశకత్వం నెరపాయి. ఇటీవలి కాలంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ మద్దతుతో భారతీయ జనతా పార్టీ ద్రావిడ పార్టీలను అనుకరించడానికి ప్రయత్నించి కొంత మేరకు సఫలమయింది. ఎన్నికల చివరి అంకంలో పోలింగ్ బూత్ స్థాయి కమిటీలు మాత్రమే ప్రభావశీల ప్రచారాన్ని నిర్వహించగలుగుతాయి.

పోలింగ్ రోజున ఓటర్లను సమీకరించగలుగుతాయి. పోలింగ్ బూత్ కమిటీలను సరైన విధంగా నియోగించడంలో విఫలమైన రాజకీయ పక్షాలు సంభావ్య మద్దతుదారుల ఓట్లను కోల్పోతాయి.

# ప్రపంచం గర్వించదగ్గ మేధావి ప్రొఫెసర్ జి.ఎన్ సాయిబాబా గారికి విప్లవ జోహార్లు

## సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు

**నంద్యాల అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):** ప్రపంచం గర్వించదగ్గ మేధావి, ఆదివాసులపై రాజ్యం చేస్తున్న దమనకాండను ప్రశ్నించిన గొంతుక ,పీడిత ప్రజల హక్కుల కోసం నిరంతరం పరితపించిన సామాజిక ఉద్యమకారుడు ప్రొఫెసర్ జిఎన్ సాయిబాబా మృతి పట్ల సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ విప్లవ జోహార్లతో సంతాపం తెలియజేశారు. మంగళవారం నాడు స్థానిక నంద్యాల పట్టణంలోని భవన నిర్మాణ కార్మిక సంఘం అనుబంధ (ఐ. ఎఫ్.టి.యు) కార్యాలయంలో ప్రొఫెసర్ సాయిబాబా చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎంఎల్)న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి కె.నాగరాజు,పి.డి.ఎస్.యు రాష్ట్ర అధ్యక్షులు ఎస్.ఎండి రఫీ మాట్లాడుతూ ప్రొఫెసర్ సాయిబాబా అక్టోబర్ 12న నిమ్స్ ఆసుపత్రిలో గుండె సంబంధిత సమస్యతో ప్రాణం విడిచారని తెలిపారు. ప్రో.సాయిబాబా గారికి సిపిఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ విప్లవ జోహార్లు తెలియజేస్తుందని అన్నారు. ప్రొఫెసర్ సాయిబాబా నమ్ముకున్న ఆశయం కోసం ,సిద్ధాంతం కోసం పనిచేసిన మడమ తిప్పని మహాయోధుడని కొనియాడారు. ప్రజలను ,విద్యార్థులను ,యువతను చైతన్య పరచడమే నేరంగా భావించిన బిజెపి ప్రభుత్వం ఆయనను 10 సంవత్సరాలపాటు నాగపూర్ చీకటి గదిలో నిర్బంధించి చిత్రహింసలకు గురి చేశారని అన్నారు. జైలులో ఆయన అనారోగ్యానికి గురైనప్పుడు ప్రభుత్వం వైద్యం అందించడానికి కూడా పూనుకోలేదని, చివరికి రోజుల తరబడి తిండి, తాగునీరు కూడా అందించలేదని బిజెపి ప్రభుత్వంపై అసహనం వ్యక్తం చేశారు. చివరికి బిజెపి ప్రభుత్వం ఆయన 90 శాతం వికలాంగుడిగా ఉన్నప్పటికీ ఆయనకు బెయిలు రద్దు చేయడానికి ప్రయత్నించారని తెలిపారు. ఆయన భారత ప్రజల స్వేచ్ఛ కోసం ప్రాణం విడిచేంత వరకు పరితపించారని, ప్రొఫెసర్ సాయిబాబాను




మానసికంగా ,శారీరకంగా తీవ్ర చిత్రహింసలకు గురిచేసిన హిందుత్వ ఫాసిస్టు మోధీ ప్రభుత్వమే ఆయన మృతికి బాధ్యత వహించాల్సి ఉంటుందని అన్నారు. ఆయన కుటుంబానికి తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేస్తూ, ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సిపిఐ (ఎంఎల్)న్యూడెమోక్రసీ కృషి చేస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐ.ఎఫ్.టి యు నాయకులు అజీజ్ బాష, మహబూబ్ బాష,ఖాజా,అక్బర్,ఉరుకుందప్ప,విజయ్,పి.డి.ఎస్.యు జిల్లా నాయకులు షాహీద్,బాలాజీ, పాల్గొన్నారు.

# బీడీ వర్కర్స్ కాలనీ సమస్యల పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటాం

## కమిషనర్ రవీంద్రబాబు

**కర్నూల్ టౌన్ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):** బీడీ వర్కర్స్ కాలనీ నివాస ప్రాంతాల వారి సమస్యలను తక్షణమే పరిష్కారం కోసం తగు చర్యలు తీసుకుంటామని కమిషనర్ రవీంద్రబాబు పేర్కొన్నారు .సోమవారం ఆవాజ్ కమిటీ ఆధ్వర్యంలో కమిషనర్ను కలిసి తమ సమస్యలను కమిషనర్ దృష్టికి తీసుకొని వచ్చారు .తమ బీడీ వర్కర్స్ కాలనీ కి పర్యటనకు రావాలని స్థానికులు కోరారు.స్పందించిన కమిషనర్ మంగళవారం జోహరాపురం పరిధిలోని బీడీ వర్కర్స్ కాలనీలో పర్యటించారు. రోడ్లు, కాలువలు నిర్మించలని పిచ్చి మొక్కలు, కంప చెట్లను తొలగించాలని( ఈ ఈ) ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ శేష సాయి ,అసిస్టెంట్ ఇంజనీర్ ప్రవీణ్



కుమార్ లను ఆదేశించారు. స్థానికులతో మాట్లాడుతూ ప్రభుత్వ అధికారులు ప్రజల భాగస్వామ్యంతో శుభ్రత పరి శు భ్రత కార్యక్రమం చేపట్టాలని అవసరమైతే శ్రమదానం చేయడానికి కూడా ప్రజలు సహకరించాలని కోరారు. కుక్కల బెడద నుండి ప్రజలను రక్షించడానికి ,మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు ఎప్పటికప్పుడు, సలహాలు సూచనలు ఇస్తున్నారని తగు జాగ్రత్తలు తీసుకొని పిల్లలను వంటరిగా బయట వదలకూడదని, చెత్త,చెదారాన్ని, మిగిలిపోయిన ఆహార పదార్థాలను, రోడ్డు వెంట వేయకుండా ప్రజలు సహక రించాలని, దానికి మా కార్పొరేషన్ సిబ్బంది మీ ఇల్ల దగ్గర వచ్చి చెత్త సేకరణ చేస్తారని ,ఆ విధంగా మన వీధిని పరిశు భ్రంగా ఉంచుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆవాజ్ కమిటీ నగర కార్యదర్శి ,ఎస్ ఎం డి షరీఫ్ ఆవాజ్ నగర ఉపాధ్యక్షులు, మహమూద్ భాష ,మొక్తయర్ , అహమద్, నాయకులు అహ్మద్ భాష, ఇస్మాయిల్ ఆ వార్డు సభ్యులు అన్వర్ భాష,అబ్దుల్ రసూల్, శివకుమార్ ,పుష్ప రాజ్ ,పాస్టర్, హాఫీజ్ ఫారూక్, వసీం భాష, సచివాలయ సిబ్బంది, రవి కుమార్ , అమ్మినేటిస్ సెక్రటరీ మల్లికార్జున, జహీర్ మున్సిపల్ అధికారులు, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# శ్రీశైలంలో ట్రాఫిక్ క్రమబద్ధీకరణకు ముఖ్యమైన కూడళ్లలో ట్రాఫిక్ ఐలాండ్స్ ఏర్పాటు

## ఆత్మకూరు డిఎస్పీ ఆర్.రామాంజినాయక్




**నంద్యాల క్రైం, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):** రాబోయే కార్తీకమాసం దృష్ట్యా శ్రీశైలం పోలీసు స్టేషన్ పరిదిలో ఆత్మకూరు ఎస్డిపిఓ ఆర్.రామాంజినాయక్ ఆధ్వర్యంలో మంగళవారం శ్రీశైలం పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జి.ప్రసాదరావు శ్రీశైల భ్రమరాంబిక మల్లికార్జున స్వామి వారి ఆలయ ప్రాంతంలోని అన్ని ప్రధాన కూడళ్లలో అనగా నంది సర్కిల్ జంక్షన్, నంది మండపం జంక్షన్, మల్లికార్జున సదన్ జంక్షన్ అన్నదానం సత్రం జంక్షన్, సహస్ర హోటల్ జంక్షన్, పుష్కరిణి జంక్షన్, ఎస్బిఎంఎస్ హాస్పిటల్ జంక్షన్, బస్టాండ్ జంక్షన్, పాతాళగంగ జంక్షన్ మొదలగు ప్రాంతాలలో విజయవాడ కొత్త కావేరీ ఏజెన్సీ వారు విరాళంగా ఇచ్చిన 10 పోలీస్ ట్రాఫిక్ బూత్లు( ట్రాఫిక్ ఐలాండ్)లను రాబోయే కార్తీకమాసంను దృష్టిలో ఉంచుకొని భక్తులకు, ప్రయాణికులకు వాహనాల రాకపోకలకు ఎలాంటి అంతరాయం కలుగకుండా ట్రాఫిక్ను క్రమబద్ధీకరించుటకు ఈ 10 ట్రాఫిక్ ఐలాండ్ ప్రారంభించడం జరిగింది.

# పది రూపాయల నాణెములు స్వీకరిస్తాము

**కర్నూల్ అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):** రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు, కెనరా బ్యాంకు వారు కర్నూలు పట్టణంలో పది రూపాయల నాణెం చెల్లు బాటు గురించి అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పది రూపాయల నాణేలు చట్టబద్ధ మైనవి అని , మన రోజు వారి లావాదేవిలకు పది రూపాయల నాణేలు ను వినియోగించుకోవచ్చు అని కెనరా బ్యాంక్ బాలాజీ నగర్ మేనేజర్ తెలియజేసారు.




ఈ సందర్భం గా కర్నూలు పట్టణం లో ఉన్నకెనరా బ్యాంక్ అన్నీ శాఖల మేనేజర్ లు పట్నం లో ఉన్న షాపుల యాజమానులకు మరియూ వినియోగ దారులకు రిజర్వ్ బ్యాంక్ మార్గదర్శక పత్రం తో పాటు పది రూపాయల నాణేలు ను వారికి అందిస్తూ అవగాహన కల్పించారు

ప్రజలందరు పది రూపాయల నాణేలు ను చెలామణి లో ఉండెలా చూడాలని విజ్ఞప్తి చేసారు

మన దైనందిన జీవితం లో వాడే ప్రతి ఖర్చుకు పది రూపాయల నాణేలు ను వాడుకోవలని, వీటిని అన్నీ దుకాణాలు మరియూ బ్యాంకులు ఆమోదిస్థాయని ఈ సందర్భం గా కెనరా బ్యాంకు బాలాజీ నగర్ మేనేజర్ తెలిపారు.

# ఆటో టాప్ నంబర్లకు ఈ నెల ఆఖరి వరకు గడువు ఇచ్చిన ట్రాఫిక్ సిఐ..

## ఆటో నెంబర్లు త్వరగా తీసుకోవాలని డ్రైవర్లకు ఆటో యూనియన్ నాయకుల పిలుపు

**కర్నూల్ క్రైమ్ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):** నగరంలో ప్రయాణికుల సౌలభ్యం కోసం ఆటో డిజిటల్ టాప్ నంబర్లను ఆటోలకు ఇచ్చే కార్యక్రమాన్ని ఈ నెల ఆఖరి వరకు గడువు ఇస్తున్నట్లు కర్నూలు పట్టణ ట్రాఫిక్ సిఐ. ఎస్ మన్సరుద్దీన్ ఆటో యూనియన్ నాయకులకు తెలియజేయడం జరిగింది.

ఈ సందర్భంగా సిఐటియు ఆటో యూనియన్ జిల్లా నాయకులు నాయకులు కె .ప్రభాకర్, బి రాధాకృష్ణ పి.మహిమూద్, రవి, హుస్సేన్ వలీలు మాట్లాడుతూ.....

నగరంలో చాలాకాలంగా ఆటోలకు డిజిటల్ నంబర్లు కేటాయించడం జరిగిందని చాలామంది ఆటో డ్రైవర్లు టాప్ నంబర్లు వేసుకోవడం జరిగిందని అయితే ఇంకా అనేక మంది ఆటో డ్రైవర్లు టాప్ నంబర్ల పట్ల నిర్లక్ష్యంగా ఉన్నారని అలాంటివారు వెంటనే ట్రాఫిక్ స్టేషన్ మరియు సి క్యాంప్ అవుట్ పోలీస్ స్టేషన్లో ఇస్తున్న టాప్ నంబర్లను వెంటనే వేయించుకోవాలని వారన్నారు. అలాగే ప్రతి ఆటో డ్రైవర్ ట్రాఫిక్ నిబంధనలను పాటించి ట్రాఫిక్ అధికారులకు సహకరించాలని ఇప్పటికే అనేక ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణ బోర్డ్స్, డివైడర్స్ ఏర్పాటు చేసి కొంతవరకు ట్రాఫిక్ నియంత్రణకు కృషి చేసిన ట్రాఫిక్ సిఐ గారు తీసుకున్న చర్యలు అభినందనీయమని వారన్నారు. అక్కడక్కడ డివైడర్లు ఏర్పాటు చేయడం వల్ల పాత బస్టాండ్ పోయే వాహనాలు ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనాలు నేరుగా వెళు తున్నాయని ఇలాంటి పరిస్థితుల్లో ఆటోడ్రైవర్లుగా మనం కూడా నియమ నిబంధనలు పాటించి ఆటోలు నడుపుకోవాలని రోడ్ సైడ్ ఆటో లను ఆపుకొని ప్రయాణికులను దింపే విధంగా చూసుకోవాలని వారు ఆటో డ్రైవర్లకు సూచించారు ప్రతి ఆటో డ్రైవర్ ఈనెల ఆఖరుకంత టాప్ నంబర్లు వేయించుకోవాలని లేకుంటే ఒకటవ తేదీ నుంచి ట్రాఫిక్ అధికారులు తీసుకునే చర్యలకు గురికావాల్సి వస్తుందని వారు ఆటో డ్రైవర్ల కు తెలియజేశారు. సందర్భంగా ట్రాఫిక్ ఏ ఎస్ ఐ శివ రాముడు, ట్రాఫిక్ కానిస్టేబుల్ మాసూం వలి తో కలిసి టాప్ నంబర్లు తీసుకొని



ఆటోలను ఆపి టాప్ నంబర్లు వేయించారు..



## లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో భారతరత్న అబ్దుల్ కలాం జయంతి

### ప్రపంచ విద్యార్థి దినోత్సవం దివ్యాంగ విద్యార్థులకు ఉపకార వేతనాలు



**నంద్యాల అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):** మంగళవారం భారతరత్న మాజీ భారత రాష్ట్రపతి డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా నిర్వహించే ప్రపంచ విద్యార్థి దినోత్సవం పురస్కరించుకుని నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో స్థానిక లయన్స్ క్లబ్ కార్యాలయంలో నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు నిజాముద్దీన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముగ్గురు దివ్యాంగ విద్యార్థులకు అయిదు వేల రూపాయలు ఉపకార వేతనాలుగా లయన్స్ క్లబ్ జిల్లా చైర్మన్ కశెట్టి చంద్రశేఖర్ సౌజన్యంతో పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ, ఉపకార వేతనాల దాత కశెట్టి చంద్రశేఖర్ మాట్లాడుతూ అబ్దుల్ కలాం జీవితం విద్యార్థులకు స్ఫూర్తిదాయకమన్నారు. అబ్దుల్ కలాం ఆదర్శంగా విద్యార్థులు గొప్ప లక్ష్యాలను నిర్ణయించుకుని క్రమశిక్షణతో, అంకిత భావం, అకుంఠిత దీక్ష తో ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తే గొప్ప విజయాలు సాధించవచ్చు అన్నారు. విద్యార్థులు తాము సాధించే వ్యక్తిగత విజయం సమాజానికి ఉపయోగపడే విధంగా మలచుకోవాలని, అప్పుడే ఆ విజయానికి సార్థకత ఏర్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ కార్యదర్శి శిరిగిరి రమేష్,జోన్ చైర్మన్ సుధాకర్ రెడ్డి,ఉపాధ్యక్షులు కూర ప్రసాద్,సోమేశుల నాగ రాజు, సీనియర్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, బాల అకాడమీ రవీంద్ర, మేడా చంద్రశేఖర్, సుధీర్ కుమార్ రెడ్డి పాల్గొన్నారు.

## సాయిబాబా నగర్ లో చోరీ

**నంద్యాల క్రైమ్ అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):** పట్టణంలోని సాయిబాబా నగర్ నందలి మాజీ ఎంపీ పోచ బ్రహ్మానందరెడ్డి ఇంటి సమీపంలో దుకాణంలో మంగళ వారం తెల్లవారుజామున చోరీ జరిగింది. బాధితుడు బాలసుబ్బయ్య జనరల్ స్టోర్ యజమాని శేష తెలిపిన వివరాల మేరకు దుకాణంలో వెనుక వైపు తలుపులు పగలగొట్టుకుని నలుగురు గుర్తుతెలియని దుండగులు చోరీకి పాల్పడినట్లు వాపోయారు. వ్యాపార లావాదేవీల నిమిత్తం దుకాణంలో ఉంచిన రూ 80 వేల నగదును దొంగలించినట్లు తెలిపాడు. టూ టౌన్ ఎస్సై దుకాణం సమీపంలోని సీసీ కెమెరాలు తనిఖీ చేశారని, బ్లూ కోల్ట్ సిబ్బంది విచారణ చేస్తున్నారని కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు టూ టౌన్ సిఐ ఇస్మాయిల్ తెలిపారు

# సజావుగా ఇసుక పంపిణీ చేయాలి

## ఈ నెల 16 తేదీ నుండి ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చు.

## జిల్లా కలెక్టర్ శంకర్ లోతేటి



**కడప- అక్టోబర్,15 (రిపబ్లిక్ న్యూస్)::** ప్రజలకు సజావుగా ఇసుక పంపిణీ చేసి ప్రభుత్వానికి మంచి పేరు ప్రతిష్టలు తేవాలని జిల్లా కలెక్టర్ శంకర్ లోతేటి అన్నారు.మంగళవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో జిల్లాలో ఇసుక పంపిణీ పై సంబంధిత అధికారులతో, ఇసుక ఏజెన్సీ ప్రతినిధులతో కలెక్టర్ సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ శివశంకర్ లోతేటి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అందరికీ అందుబాటులో ఇసుకను అందించాలని ప్రభుత్వానికి, జిల్లాకు ప్రతిష్టలు తీసుకురావాలని చెప్పారు. జిల్లాలో 7 ఇసుక రీచ్ లలో ఇసుక అందుబాటులోకి తీసుకొచ్చామని అన్నారు. పెళ్లి మర్రి మండలం పరిధిలోని నందిమండలం, కొత్త గంగిరెడ్డిపల్లి, కొండూరు, మాచనూరు, వల్లూరు మండలంలోని పైడి కాలువ, కొండాపురం మండలంలోని బెడుదూరు, చక్రాయపేట మండలంలోని మారెళ్ళ మడక ఇసుక రీచ్ లలో ఈనెల 16 తేదీ నుండి ఆన్లైన్ మరియు ఆఫ్ లైన్ బుకింగ్ ద్వారా ఇసుకను బుక్ చేసుకోవచ్చునని చెప్పారు. ఆన్లైన్ ద్వారా ఉదయం 6 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, ద్వారా ఆఫ్ లైన్ మధ్యాహ్నం 12 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు చేసుకోవచ్చు అన్నారు. ఆఫ్ లైన్ ద్వారా రీచ్ వద్దకే వినియో గదారుడు వెళ్లి బుక్ చేసుకోవచ్చు అని చెప్పారు. ఇందుకు సంబంధించి వినియోగదారుడు సొంత వాహనం లేదా ప్రభుత్వం వారు ఏర్పాటు చేసిన వాహనం లో ఇసుకను తీసుకోపోవచ్చునన్నారు. ఇందులో ఇసుకను 50 శాతం ఆన్లైన్ కు, 50 శాతం ఆఫ్ లైన్ కు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. ఈ బుకింగ్ సంబంధించిన పంపిణీలో ఏపీ మేనేజ్మెంట్ యాప్ సిస్టంలో చేసుకోవచ్చు అన్నారు. ప్రతి లావాదేవీలు ఆన్లైన్ ద్వారానే జరుగుతుందన్నారు. గ్రామ సచివాలయ స్టాక్ ఇన్చార్జిలు బుకింగ్ మరియు డెలివరీలు నిర్వహిస్తారని అన్నారు. ఇందుకు వినియోగదారుడు ఆధార్ కార్డు, మొబైల్ నెంబరు, లోకేషన్ ఫోటోను తీసుకువెళ్లాలని చెప్పారు. వినియోగదారుడు ఏ వాహనం ఎంచుకుంటారో తెలపాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అదితి సింగ్, జిల్లా మైన్స్ అధికారి సూర్యచంద్రరావు, ఆర్ ఐ విమలమ్మ, తాత్కాలిక ఏజెన్సీ ప్రతినిధులు పాల్గొన్నారు.

# గుర్తుతెలియని వ్యక్తి ప్రమాదంలో మృతి

**కర్నూల్ క్రైమ్ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):** గూడూరు మండలము, కే.నాగలాపురం పి స్ పరిధి లో సోమవారం కర్నూలు టూ బళ్ళారి రోడ్డు లో ఎస్సార్ పెట్రోల్ బ%శీ%కు సమీపంలో అనుమానాస్పద స్థితి లో రాత్రి సుమారు 09:30 గంటలకు ఒక గుర్తు తెలియని వ్యక్తిని, ఒక గుర్తు తెలియని వాహనం గుద్దడం వలన రక్త గాయాలు కలిగి రోడ్డుపై పడి ఉన్నాడని, సదరు వ్యక్తి లేత గులాబీ రంగు టి షర్టు (పింకూ కలర్ ) ,నలుపు తెలుపు నీలువు గీతాల పాయింటు ధరించి ఉన్నాడు. కుడిచేతిపైన హరిత లవ్ అనే సింబల్ పచ్చబొట్టు కలదు, సదరు వ్యక్తి పుట్టుమచ్చులు,కుడిపక్క ఎదపైన ఒక నల్లటి పుట్టుమచ్చ కలదు, ఎడమవైపు పొట్టపైన ఒక ఒక నల్లటి పుట్టుమచ్చ కలదు, కే నాగలాపురం పోలీస్ కర్నూలు ప్రభుత్వ జనరల్ ఆసుపత్రి మార్చురీ నందు మృతదేహమును భద్ర పరచడమైనది, కే నాగలాపురం పోలీస్ రక్తసంబంధీకులు ఎవరు రానందున వీఆర్వో ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడమైనది. ఎవరైనా మృతుడి గురించి



వివరాలు తెలిసిన యెడల, కే.నాగలాపురం పోలీస్ స్టేషన్ కు తెలుపగలరనీ నాగలాపురం ఎస్సై.ఆశ లత ఫోన్ నెంబర్ 9121101068, కర్నూలు రూరల్ సీఐ.%వీ%.చంద్ర బాబు నాయుడు ,ఫోన్ నెంబర్ 9121101065, కు తెలుపగలరని పోలీసులు కోరారు

# కాపీల పేరుతో డబ్బులు వసూలు చేస్తున్న నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా కేంద్రాలపై చర్యలు తీసుకోవాలి- డివైఎఫ్ఐ




**కర్నూల్ టౌన్ అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):** నాగార్జున యూనివర్సిటీ దూరవిద్య కోర్సులు చదువుతున్న విద్యార్థుల నుండి 17వ తేదీ నుండి మొదలవుతున్న పరీక్షల్లో కాపీలు కొట్టించడానికి ఒక్కొక్క విద్యార్థి నుండి 2000 రూపాయల వరకు మరియు నకిలీ అభ్యర్థులతో పరీక్షలు రాయించడానికి 5000 రూపాయలు వసూలు చేస్తున్నట్లు ఆరోపణలు వస్తున్న దూర విద్యా పరీక్ష కేంద్రాలపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు రాఘవేంద్ర నగేష్ డిమాండ్ చేశారు. ఆర్థిక ఇబ్బందుల వల్ల మరియు డైరెక్ట్ గా కాలేజీలకు వెళ్లి చదవటానికి ఇబ్బంది ఉన్న వారు దూర విద్యా కేంద్రాలల్లో విద్య అభ్యసించడాన్ని పరీక్ష కేంద్రాల నిర్వాహకులు ఆసరాగా చేసుకొని విద్యార్థుల నుండి డబ్బు వసూలు చేయటము యంత వరకు సమంజసం అని ప్రశ్నిచారు. అక్రమంగా డబ్బు వసూలు చేస్తున్న నాగార్జున యూనివర్సిటీ దూర విద్యా పరీక్ష కేంద్రాలపై చర్యలు తీసుకోవావడములో యూనివర్సిటీ అధికారులు యందుకు బాధ్యత రహితంగా ఉన్నారో తెలియడము లేదు అని అన్నారు. సంబంధిత అధికారులు చర్యలు తీసుకోకపోతే డబ్బులు వసూలు చేసే సెంటర్ల ముందు ఆందోళనకు దిగాల్సి వస్తుందని హెచ్చరించారు.

# నీటి సరఫరాకు విద్యుత్ మోటార్ల రిపేర్లతో అంతరాయం.

**వెలుగోడు అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్** మండల కేంద్రమైన వెలుగోడు పట్టణముతో పాటు వివిధ గ్రామాలకు ఫిల్టర్ వాటర్ (మంచినీటిని) సరఫరా చేసే పంప్ హౌస్ విద్యుత్ మోటార్లు రిపేర్లు లకు రావడంతో నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడిందని పంప్ హౌస్ నిర్వాహకులు తెలిపారు, గత మూడు నెలల నుండి తెలుగు గంగ అధికారులు స్పిల్ వే మొదటి గేట్లను ఎత్తినప్పుడు నీటి ప్రవాహ ఒత్తిడికి పంప్ హౌస్ కు సంబంధించిన విద్యుత్ తీగల తో పాటు మోటర్లు కూడా కాలిపోయి రిపేర్లకు వస్తున్నాయన్నారు.అధికారులకు మొదటి గేటు కాకుండా తర్వాతి గేట్లను ఎత్తాలని పలుమార్లు అభ్యర్థించిన లాభం లేకపోయింది అన్నారు.స్పిల్ వే గేట్లు ఎత్తిన ప్రతిసారి మోటర్లు కాలిపోయి నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందన్నారు.నీటి సరఫరా



లేక ప్రజలు కూడా ఇబ్బందులకు గురవుతున్నారని, ఈ విషయాన్ని తెలుగంగ అధికారులు దృష్టిలో ఉంచుకొని మొదటి గేటు కాకుండా రెండో గేటు మూడో గేటు నుండి నీటిని విడుదల చేయాలని వారు కోరుచున్నారు.అయినప్పటికీ మరవత్తులు ప్రారంభించామని వీలైనంత త్వరలో నీటిని . సరఫరా చేస్తామన్నారు.

## భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని విధాలా ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలి

### నగరంలో హంద్రీ, తుంగభద్ర నది పరీవాహక ప్రాంతాలను పరిశీలించిన జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా



**కర్నూల్ అక్టోబర్ 15 (రిపబ్లిక్ న్యూస్):** భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో అన్ని విధాలా ముందస్తు చర్యలతో సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ పి.రంజిత్ బాషా అధికారులను ఆదేశించారు.

మంగళవారం నగరంలోని జొహరాపురం బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్న హంద్రీ నదిని, అనంతరం పాతబస్తీలోని రాఘవేంద్ర స్వామి మఠం వెనుక ఉన్న తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముందుగా జొహరాపురం బ్రిడ్జి మీదుగా ప్రవహిస్తున్న హంద్రీ నదీ ప్రవాహాన్ని పరిశీలించారు.ఒకవేళ భారీ వర్షాలు వస్తే ఎన్ని క్యూసెక్కుల మేర నీరు వచ్చే అవకాశం ఉంటుంది, ఏఏ ప్రాంతాలు ప్రభావితం అవుతాయి అన్న వివరాలను కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. 5 లక్షల క్యూసెక్కుల నీరు వస్తే కొన్ని ప్రాంతాలు ముంపుకు గురయ్యే అవకాశం ఉందని, ప్రస్తుతం 60 వేల క్యూసెక్కులు మాత్రమే ఉందని అధికారులు తెలిపారు.మ్యాపు ద్వారా ముంపుకు గురయ్యే అవకాశం ఉన్న ప్రాంతాలను కలెక్టర్ పరిశీలించారు.ప్రస్తుతం జిల్లాలో అల్పపీడనం ప్రభావం అంతగా లేదని, అయినప్పటికీ అధికారులు అప్రమత్తంగా ఉండి, పూర్తి స్థాయిలో సన్నద్ధంగా ఉండాలని కలెక్టర్ ఇరిగేషన్, మున్సిపల్ కమీషనర్, కర్నూలు ఆర్డీఓ లను ఆదేశించారు. హంద్రీ నదీ చుట్టూ ఉన్న జంగిల్ క్లియరెన్స్ చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.ఈ అంశంపై చర్చించేందుకు ఇరిగేషన్,మున్సిపల్ కమీషనర్, కర్నూలు ఆర్డీఓలతో సమావేశం ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.అనంతరం పాతబస్తీలోని రాఘవేంద్ర స్వామి మఠం వెనుక ఉన్న తుంగభద్ర నదీ పరీవాహక ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ పరిశీలించారు.

జిల్లా కలెక్టర్ వెంట కర్నూలు మున్సిపల్ కమీషనర్ ఎస్.రవీంద్ర బాబు, కర్నూలు ఆర్డీఓ సందీప్ కుమార్, కర్నూలు అర్బన్ తహసీల్దార్ వెంకట లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## విజయ డైరీలో ఆకస్మికంగా ప్రత్యక్షమైన అఖిల ప్రియ.

### చైర్మన్ కార్యాలయంలో మాజీ ముఖ్యమంత్రుల ఫోటోల పై అసహనం.
### చంద్రబాబు చిత్రపటాన్ని ఏర్పాటుచేసిన అఖిలప్రియ.







**నంద్యాల, అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల జిల్లా కేంద్రంలోని విజయ పాల ఉత్పత్తులు కార్యాలయంలో ఆకస్మికంగా ప్రత్యక్షమైన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ. గత వైసిపి ప్రభుత్వ కాలం నుంచి విజయ డైరీలో ఎన్నో అక్రమాలు, అవకతవకలు జరుగుతున్నాయని ఆరోపించిన అఖిలప్రియ. ప్రభుత్వ సహాయ సహకారాలతో నడుపుతున్న సంస్థలో మాజీ ముఖ్యమంత్రి ఫోటోలు తొలగించకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసిన ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ. మంగళవారం నంద్యాల జిల్లా కేంద్రంలోని ఆకస్మికంగా విజయ డైరీ కేంద్రాన్ని పరిశీలించిన అఖిలప్రియ, సంస్థలో జరుగుతున్న అవినీతి అవకతవకలపై చిట్టా మొత్తం సేకరించడం జరుగుతుంది, విజయ డైరీ వ్యవహారంపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లకు పూర్తి వివరాలు ఇవ్వడం జరిగిందని, వారి సలహాలు సూచనల మేరకు నడుచుకుంటూ ప్రజలకు న్యాయం జరిగేలాగా వ్యవహరిస్తామని, ప్రభుత్వ సహాయ సహకారాలతో నిర్వహిస్తున్న సంస్థలలో మాజీ ముఖ్యమంత్రిగా ఫోటోలు ఎలా ఉంచుతారని ప్రస్తుత ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో పెట్టకపోవడంపై అసహనం వ్యక్తం చేసి సదరు అధికారుల ద్వారా మాజీ ముఖ్యమంత్రి ఫోటో తొలగింప చేసి చైర్మన్ కార్యాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఫోటో పెట్టడం జరిగిందని తెలిపారు. విజయ డైరీ రాష్ట్ర ప్రభుత్వ పరిధిలోకి రాదా అని ప్రశ్నించారు. కార్యాలయంలోకి వెళ్లిన తనకు చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ఫోన్ చేయడం జరిగిందని అందుకు మీరు నాకు మామ వరుసగా ఫోన్ చేశారా చైర్మన్గా ఫోన్ చేశారా అంటూ వివరాల అడగ్గా దాటవేత సమాధానాలు చెబుతున్నారని, చైర్మన్ జగన్మోహన్ రెడ్డి ఇంకా వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం నడుస్తుందని భ్రమ పడుతున్నాడని, వెంటనే చేసిన తప్పులు సరిదిద్దుకోవాలని లేదంటే మేమే మీ చేతనే సరి చేయిస్తామని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే అఖిలప్రియ అన్నారు. మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు పేరుపైన ఏర్పాటుచేసిన శిలాఫలకాన్ని ఎలా తొలగిస్తారని ప్రశ్నించారు. ఎమ్మెల్యే వెంట పలువురు టిడిపి నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



## పాపాల చిట్ట బయటకు తీసి.. శ్రీకృష్ణ జన్మ స్థలానికి పంపిస్తాం

**- ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి**

**అరాచకాలు,దాడులు, దౌర్జన్యాలతో వైసిపి ఐదేళ్ల పాలన**

**సంక్షేమ అభివృద్ధి కూటమి లక్ష్యం**

**శ్రీశైలం నియోజకవర్గంలో సుమారు 20 కోట్లతో అభివృద్ధి పనులు**

**పలు గ్రామాల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):-** వైసిపి గత ఐదేళ్ల పాలన అరాచకం, అన్యాయం,దాడులు, దౌర్జన్యాలతోనే సాగించారని వారు కనీసం 20 లక్షలతో కూడా అభివృద్ధి పనులు చేసిన దాఖలాలు కనిపించలేదని శ్రీశైలం నియోజకవర్గం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి అన్నారు.పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా ఆయన మండలంలోని నారాయణపురం,లింగాపురం, ఈర్నపాడు,బి.కోడూరు గ్రామాల్లో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన ఆయా గ్రామాల్లో మహిళల వద్దకు వెళ్లి ఏమైనా సమస్యలు ఉంటే చెప్పాలని అనంతరం బి కోడూరులో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే ఎన్నో మంచి కార్యక్రమాలు చేపట్టిందని అవి ఓర్వలేని వైసీపీ నేతలు తిక్క తిక్కగా మాట్లాడుతున్నారని ఆయన మండిపడ్డారు.వారికి శ్రీకృష్ణ జన్మ స్థలమే కరెక్ట్ అనివారి పాపాల చిట్టా ఒక్కొక్కటిగా బయటికి తీస్తున్నామని త్వరలోనే అక్కడికి పంపిస్తామని ఎమ్మెల్యే ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం, ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లు గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం పల్లె పండుగ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా చేపట్టి పండగల అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయడం జరుగుతుందన్నారు. ఎన్డీఏ ప్రభుత్వం ప్రజా సంక్షేమం,రాష్ట్ర అభివృద్ధిని రెండు కళ్ళలాగా భావించి కేంద్ర సహకారంతో ఉపాధి హామీ నిధులను తీసుకువచ్చి నియోజకవర్గంలో సుమారు 20 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.అలాగే బండి ఆత్మకూరు మండలంలో సుమారు 3.73 కోట్లతో అంతర్గత సిసి రోడ్లు నిర్మాణం చేపడుతున్నట్లు ఆయన తెలిపారు.కూటమి ప్రభుత్వం ఇచ్చిన ప్రతి హామీని కట్టుబడి ఉందన్నారు.కొద్దిగా సమయం తీసుకుని గాని ఇచ్చిన మాట ప్రకారం చెప్పిన ప్రతి హామీ కచ్చితంగా నెరవేరుస్తామని ఎమ్మెల్యే పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో దస్తగిరి,పంచాయతీరాజ్ ఏఈ వెంకట రాముడు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ లక్ష్మీనరసింహ,ఏపీవో వసుధ, ఎం ఏ ఓ స్వాతి,టిడిపి మండల ఇన్చార్జి నందిపాటి నరసింహారెడ్డి,కంచర్ల సురేష్ రెడ్డి,కంచర్ల మనోహర్ చౌదరి, పాలశంకర్,శ్రీశైలం ట్రస్ట్ బోర్డు మాజీ సభ్యుడు భరద్వాజ శర్మ,సుధాకర్ రెడ్డి,చలమయ్య,సిద్ధం ప్రతాపరెడ్డి,పిట్టం రామకృష్ణారెడ్డి,అన్నెం శంకర్ రెడ్డి,వెంకటాపురం శ్రీనివాసులు,సిద్దయ్య,బాబు హేమ సుందర్ రెడ్డి,నాగిరెడ్డి, కృష్ణారెడ్డి,వివిధ గ్రామాల టిడిపి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సారూ. .చెరువుకు నీళ్లు ఇప్పించండి

**- గిరిజనుడు సుంకన్న**



**బండి ఆత్మకూరు,అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):-** ఎమ్మెల్యే సారూ మా చెరువుకు నీళు ఇప్పించి మాకు పంటలు వేసుకునేందుకు అవకాశం కల్పించండని నారపరెడ్డి గూడేనికి చెందిన గిరిజనుడు జల్లి సుంకన్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డికి విన్నవించారు. పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా మంగళవారం ఎమ్మెల్యే రాజశేఖర్ రెడ్డి మండలంలోని నారాయణపురం గ్రామంలో పర్యటించారు.ఈ క్రమంలో నారపురెడ్డి కుంట గూడేనికి చెందిన సుంకన్న రెండు చేతులతో ఎమ్మెల్యేకు నమస్కరిస్తూ సారూ చెరువుకు నీళ్లు ఇప్పించే యేర్పాటు చేయండి. భూములు సాగు చేసుకుంటామని విన్నవించాడు. దీంతో ఎమ్మెల్యే మాట్లాడుతూ తాను త్వరలోనే గూడేనికి వచ్చి పరిశీలించి ఏవిధంగా సమస్యను పరిష్కరించేందుకు చర్యలు చేపడతామాని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు.ఇది ఇలా ఉండగా ఇప్పటికే గిరిజన గూడేల సమస్యలు,వారు ఎదుర్కొంటున్న సమస్యల పై రిపబ్లిక్ దినపత్రిక ప్రత్యేక కథనం అందించిన సంగతి తెలిసిందే.అదే అంశం పై గిరిజనుడు ఎమ్మెల్యే దృష్టికి తీసుకు వెళ్లడంతో గిరిజన గూడేల అభివృద్ధి పై ప్రాధాన్యత సంతరించుకుంది.

## పాత్రికేయుని తల్లికి మంత్రి పరామర్శ

**సీనియర్ పాత్రికేయుడు మధు తల్లి సరోజమ్మ ను పరామర్శించిన మంత్రి ఫరూక్**



**నంద్యాల అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల సూర్య పేపర్ బ్యూరో ఇంచార్జ్ మధు తల్లి సరోజమ్మ ని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ ,మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఫరూక్ మంగళవారం మధ్యాహ్నం పరామర్శించారు. గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ శాంతిరామ్ హాస్పిటల్ నందు సరోజమ్మ చికిత్స తీసుకుంటున్న విషయాన్ని తెలుసుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ , మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్

వెళ్లి సరోజమ్మ గారిని పరామర్శించారు. వారి ఆరోగ్య వివరాలు కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకోవడం జరిగింది. వారు త్వరగా కోలుకోవాలని దేవుని ప్రార్థిస్తున్నానని మంత్రి ఫరూక్ తెలియజేశారు

## గైర్హాజరైన అధికారులకు షో కాజ్ నోటీసులు జారీ.. ఎమ్మెల్యే



**ఆళ్లగడ్డ అక్టోబర్ 15 రిపబ్లిక్ న్యూస్** దొర్నిపాడు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం మంగళవారం మండల పరిషత్ అధ్యక్షుడు అమర్నాథ్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఆళ్లగడ్డ ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మండల అభివృద్ధిపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మండల తహసిల్దార్ పద్మజ సమావేశానికి గైర్ హాజరు కావడంపై ఎమ్మెల్యే భూమా అఖిలప్రియ తీవ్ర అగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యమైన సమావేశాలకు అధికారులు రాకపోవడాన్ని తీవ్రమైన చర్యగా పరిగణిస్తామని ఎమ్మెల్యే హెచ్చరించారు. ఈ విషయాన్ని వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకొని వెళ్లి సో కాదు నోటీసులు కూడా జారీ చేస్తామన్నారు . ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సావిత్రి, జడ్పిటిసి శకుంతల తదితరులు పాల్గొన్నారు.

## జీవి మాల్ దసరా బంపర్ విజేత శాంతి సాగర్.



### మారుతి వ్యాగనర్ కారు బహుమతి.

**నంద్యాల, అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్ :** దసరా పండుగ నవరాత్రుల ను పురస్కరించుకొని జీవి మాల్ యాజమాన్యం బంపర్ డ్రా ఏర్పాటుచేసింది. నవరాత్రుల సందర్భంగా 2 వేలు బట్టలు కొన్నవారికి బహుమతులు అందజేసింది. కస్టమర్ కోసం బంపర్ డ్రా ఏర్పాటుచేశారు. బంపర్ డ్రా లో గెలుపొందిన వారికి మారుతి వ్యాగన్ కారు అందించనున్నారని ప్రకటించారు. పండుగ సందర్భంగా జీవి మాల్ లో అన్ని వర్గాల ప్రజలను ఆకర్శించేవిధంగా బట్టలు ఉన్నాయి. పండుగ ముగిసింది. బంపర్ డ్రా కు మైనార్టీ శాఖ మంత్రి ఎన్.ఎం.డి.ఫరూక్, సీనియర్ న్యాయవాది మార్క్ ఫెడ్ డైరెక్టర్ తాతిరెడ్డి తులసిరెడ్డి, కౌన్సిలర్ ఖండే శ్యామ్ సుందర్ లాల్, పిఏవి గ్రూప్ చైర్మన్ నంద్యాల రెడీమేడ్ వస్త్ర వ్యాపార సంఘం గౌరవాధ్యక్షులు పబ్బతి వేణు గోపాల్, జీవి మాల్ బిల్డింగ్ యజమాని మారం శ్రీనివాసుల చేతుల మీదుగా లక్కీ డిప్ నిర్వహించారు. డిప్పులో ఎన్జీఓ కాలనికి చెందిన శాంతి సాగర్ కు అదృష్టం వరించింది. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ జీవి మాల్ ప్రారంభించిన ఏడాదిలోనే మంచి నాణ్యత కల్గిన దుస్తులు, చీరెలు అందిస్తుండడంతో మంచి గుర్తింపు వచ్చిందని అన్నారు. పేద, మధ్య తరగతి ప్రజలకు ధరలు అందుబాటులో ఉండడతో జీవి మాల్ వ్యాపారంలో ముందువరుసలో చేరిందని అన్నారు. నంద్యాల జిల్లా కావడంతో ఇలాంటి మాల్స్ ఏర్పాటుచేయడం వల్ల ఎందరో నిరుద్యోగులకు ఉపాధి లభిస్తుందని అన్నారు. మరొకరికి ఉపాధి కల్పిస్తున్న వారికి ప్రభుత్వ పరంగా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. నంద్యాలలో జీవి మాల్ లో ధర తక్కువ, నాణ్యత ఎక్కువ అనే పేరు వచ్చిందని అన్నారు. జీవి మాల్ యాజమాన్యానికి అభినందనలు తెలిపారు. ఈ లక్కీ డిప్ కార్యక్రమంలో జీవి మాల్ మేనేజర్ జనార్ధన్, సిబ్బంది, వినియోగదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## పల్లెల అభివృద్ధికి పల్లె పండగ కార్యక్రమం ఎంతో దోహదపడుతుంది

**-మంత్రి ఎన్ఎండి ఫరూక్**



**గోస్పాడు అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):** పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా గోస్పాడు మండలం ఎస్ నాగులవరం నందు న్యాయ శాఖ , మైనార్టీ శాఖ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ఆధ్వర్యంలో పల్లె పండుగ కార్యక్రమాన్ని నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో మంత్రి ఎన్ఎండీ ఫరూక్ సిసి రోడ్డుకు భూమి పూజ చేశారు అనంతరం తెలుగుదేశం పార్టీ నాయకులు గోసుల.నాగేశ్వరరావు స్వగృహంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె పండుగ కార్యక్రమం వల్ల ప్రతి ఒక్క గ్రామం అభివృద్ధికి దోహదపడుతుందని మంత్రి అన్నారు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ముందుచూపు కలిగిన నాయకుడని ఆయన తలపెట్టే ప్రతి కార్యక్రమం ప్రజలకు ఉపయోగపడే విధంగా ఉంటుందని మంత్రి ప్రశంసిస్తూ నేడు గ్రామాలు అభివృద్ధి చెందేందుకు పల్లె పండుగ కార్యక్రమం ఎంతో ఉపయోగపడుతుందని గ్రామస్థాయి ప్రజలు పల్లె పండగ కార్యక్రమానికి పెద్ద ఎత్తున తరలి రావడం ప్రశంసంచదగ్గ విషయం అన్నారు అలాగే నెల్లూరు జిల్లా ఇన్చార్జి మంత్రిగా బాధ్యతలు అప్పజెప్పిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమానికి ఎండిఓ ఆఫీస్ మరియు ఎమ్మార్వో ఆఫీస్ అధికారులు మరియు సచివాలయ సిబ్బంది నంద్యాల మండలం టిడిపి ప్రధాన కార్యదర్శి గురప్ప,టిడిపి గ్రామ నాయకుడు గోసుల. నాగేశ్వరరావు, టిడిపి గ్రామ నాయకుడు కల్వటాల సుధాకర్ రావు, గోస్పాడు మండల నాయకులు వీరసింహారెడ్డి,గోపాల్ రెడ్డి,జిల్లా తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ మాజీ అధ్యక్షుడు నందము. బాబురావు,చాబోలు ఇలియాస్,గ్రామ స్థాయి నాయకులు, మండల స్థాయి అధికారులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com

# ర్యాగింగ్ చెయ్యడం వలన జరిగే పరిణామాలు సైబర్ క్రైమ్ పై అవగాహన



**నంద్యాల క్రైం, అక్టోబర్ 15, (రిపబ్లిక్ న్యూస్):** నంద్యాల పట్టణం 3వ పట్టణ పోలీసు స్టేషన్ పరిధిలోని గవర్నమెంట్ మెడికల్ కళాశాల నందు ర్యాగింగ్ చెయ్యడం వలన జరిగే పరిణామాలు సైబర్ క్రైమ్ పై అవగాహన కార్యాక్రమం మంగళవారం ఏర్పాటు చెయ్యడం జరిగింది. ఈ కార్యక్రమానికి నంద్యాల 3వ పట్టణ ఇన్స్పెక్టర్ సూర్యమౌళి, మహిళా పోలీసు స్టేషన్ ఇన్స్పెక్టర్ జయరాములు, నంద్యాల అడ్వకేట్ బార్ అసోసియేషన్ ప్రెసిడెంట్ దుర్గాప్రసాద్, ముఖ్యఅథిదులుగా, మెడికల్ కాలేజ్ ప్రిన్సిపల్ జయమ్మ, వైస్ ప్రిన్సిపల్ ఆనంద్ పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ర్యాగింగ్ చేయడం అంటే ఒక వ్యక్తిని అవమానించడం, లేదా చికాకు లేదా భయం లేదా బెదిరింపు మొదలగునవి చెయ్యడం నేరమని, విద్యాసంస్థల్లో ర్యాగింగ్ నిషేధించడం జరిగిందని, ర్యాగింగ్ చెయ్యడం వలన విధ్యార్థి జీవితం నాశనంకావడం మాత్రమే కాకుండా మీపై మీ తల్లిదండ్రులు పెంచుకున్న నమ్మకం,వారి ఆశలు అడియాశాలుగానే మిగిలిపోతాయని, ఏదైనా విద్యార్థి ఏదైనా ర్యాగింగ్ కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తించబడినట్లైతే వెంటనే సస్పెండ్ జరుగుతుందని, విద్య సంస్థ నుండి డిబార్ చెయ్యబడం జరుగుతుందని వారి స్కాలర్షిప్‌లు, ఫెలోషిప్‌లను నిలిపివేయడం,ఈవెంట్‌లలో ప్రాతినిధ్యం నుండి డిబార్ చేయడం వారి ఫలితాలను నిలిపివేయడం ప్రయాణ రాయితీలు, క్యాంపస్ వంటి ప్రయోజనాలను ఉపసంహరించుకోవడం హాస్టల్ లేదా మెస్ నుండి సస్పెన్షన్ లేదా బహిష్కరణ వంటి చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ర్యాగింగ్ చెయ్యడం వలన ఒక్క సారి విద్యార్థి దశలో కేసు నమోదైతే ప్రభుత్వరంగ సంస్థలలో ఉద్యోగం పొందే అవకాశం ఉండదని తెలియజేశారు. ర్యాగింగ్ నిషేదంపై విద్య సంస్థల యజమానులకు విద్యార్తులకు అవగాహన కల్పించాలని, ఏదైనా ర్యాగింగ్ జరిగినట్లు వారి దృష్టికి వచ్చినట్లైతే వెంటనే చర్యలు తీసుకోవాలని, దానిని కప్పిపుచే విదంగా చేసినట్లైతే యాజమాన్యంపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని,ప్రభుత్వం నుండి వారికి వచ్చే బెన్ఫిట్స్ నిలిపివేయ్యడం జరుగుతుందని తెలియజేశారు. అనంతరం సైబర్ క్రైమ్ నేరగాళ్ల పట్ల,సైబర్ క్రైమ్ నేరాల పట్ల ,సైబర్‌స్టాకింగ్ నేరాల పట్ల అప్రమత్తంగా వుండాలనారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ఒక వ్యక్తిని (లేదా) వ్యక్తుల సమూహాన్ని వేధించడానికి ఫోటోలు, వీడియోలు ఇతర అభ్యంతరకర సందేశాలను ఇ-మెయిల్, ఫేస్ బుక్, ఇన్స్టాగ్రామ్ వంటి ఇతర సోషల్ మీడియాల ద్వారా పంపడం, పంపిస్తామని బెదిరించడం వంటివి సైబర్‌స్టాకింగ్ నేరాల క్రిందికి వస్తాయన్నారు అది నేరంగా పరిగణించడం జరుగుతుందని, ఆన్‌లైన్ లో పరిచయమయ్యే స్నేహితులను నమ్మి మోసపోవద్దని, సైబర్ స్టాకింగ్ అనేది ముఖ్యంగా మహిళలపై తీవ్ర ప్రభావం చూపుతుందన్నారు. చాలామంది మహిళలు వారి కీర్తి ప్రతిష్టలను, పరువును పోగొట్టుకుంటున్నారన్నారు. సోషల్ మీడియా ఖాతాలను యాక్సెస్ చేయడం ద్వారా ఆన్‌లైన్ కార్యకలాపాలు, వ్యక్తిగత సమాచారాన్ని నేరగాళు తెలుసుకుంటున్నారన్నారు. జీపీఎస్, (లేదా) కొన్ని స్పైవేర్ లను ఉపయోగించి లొకేషన్ ను ట్రాక్ చేస్తున్నారన్నారు. సైబర్ స్టాకింగ్ గురికాకుండా సురక్షితంగా ఉండటానికి కొన్ని సూచనలు పాటించాలన్నారు. ఏదైనా సోషల్ మీడియాను ఉపయోగిస్తున్నప్పుడు ప్రైవసీ సెట్టింగ్‌ను సెట్ చేసుకోవడం మంచిదని సూచించారు. స్నేహితుల అభ్యర్థనను అంగీకరించే ముందు సోషల్ మీడియాలో ఆ వ్యక్తి యొక్క ప్రామాణికతను తనిఖీ చెయ్యడం మంచిదని తెలిపారు. అవసరం అయినప్పుడే మాత్రమే మొబైల్ లోని జీపీఎస్ వినియోగించాలని, మిగిలిన సందర్బాలలో ఎల్లప్పుడూ జీపీఎస్ ను ఆపివేయడం వల్ల స్టాకర్ మీ లొకేషన్ ను కనుగొనలేరన్నారు. సోషల్ మీడియాలో పరిచయమయ్యే ఆన్‌లైన్ స్నేహితులను నమ్మవద్దన్నారు. ఆన్‌లైన్ లో పరిచయమైన స్నేహితులు మీ ఫొటోలు, వ్యక్తిగత సమాచారం ఇవ్వవలసిందిగా డిమాండ్ చేసిన మీ ఫోటోలు/వీడియో లు ఇతర సమాచారం వారితో పంచుకోవద్దని తెలిపారు. వ్యక్తిగత సమాచారం, ఫోటోలు, వీడియోలను సోషల్ మీడియాలో ఇతరులతో పంచుకోవద్దని తెలిపారు. మీ కార్యకలాపాలను ఆన్‌లైన్‌లో పోస్ట్ చేస్తున్నప్పుడు మీ లొకేషన్ ని ఎవరికి షేర్ చెయ్యవద్దన్నారు. ఎవరైన సైబర్ స్టాకింగ్ నేరాలకు పాల్పడుతున్నా, పాల్పడతారని అనుమానం వచ్చిన ఆలస్యం చెయ్యకుండా వెంటనే మీ దగ్గరలో ఉన్న పోలీస్ స్టేషన్‌కి వెళ్ళి ఫిర్యాదు చేయాలని, లేదా సైబర్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కు కాల్ చెయ్యాలని, లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ డబ్ల్యూ.డబ్ల్యూ.డబ్ల్యూ.సైబర్‌క్రైం. ప్రభుత్వ వైబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని తెలియజేశారు.



# ఎంత పని చేశావ్ తల్లి?

నవ మాసాలు మోసి, కని పెద్ద చేసిన ఆ తల్లి తన ఇద్దరు పిల్లలకు విషమిచ్చి చంపేసింది. భర్త సరిగా చూడడం లేదని కుమారులకు కూల్‌డ్రింక్‌లో ఎలుకల మందు కలిపి ఇచ్చి తాను కూడా తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడింది. ఆ కూల్‌డ్రింక్ తాగిన పిల్లలు మృతి చెందగా, ఆమె ప్రాణాలతో బయటపడింది. ఈ ఘటన సంతబొమ్మాళి మండలం మలగాం పంచాయతీ కుముందానివానిపేటలో మంగళవారం చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళ్తే.. కుముందానివానిపేటకు చెందిన గొర్జంగి దుర్గకు అదే గ్రామానికి డెక్కల రాజుతో 12 ఏళ్ల కిందట వివాహం జరిగింది. వీరికి రుషి(10), బాలాజీ (8) అనే ఇద్దరు కుమారులు ఉన్నారు. వీరిద్దరూ గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 3వ తరగతి చదువుతున్నారు. తండ్రి రాజు శ్రీకాకుళంలోని ఒక హొటల్‌లో కుక్‌గా పనిచేస్తున్నాడు. మంగళవారం గ్రామంలో దసరా పత్తిరి వారాలు కావడంతో తమ ఇంటికి విందుకు రావాలని దుర్గ తమ్ముడు గొర్జంగి హరి సోమవారం రాత్రి పిలుపు చేశాడు. అయితే, వంట చేయడం అయిపోయిందని, ఈ రాత్రికి భోజనాలు చేసి రేపు ఉదయం వస్తానని తమ్ముడితో దుర్గ చెప్పింది. దీంతో హరి వెళ్లిపోయాడు. ఉదయం తన అక్క వస్తానని చెప్పి ఇంకా రాకపోవడంతో హరి ఆమె ఇంటికి వెళ్లాడు. ఇంటి తలుపులు వేసి ఉండడంతో పక్కంటి వారికి అక్క గురించి అడిగాడు. పక్కింటి వారు తలుపులు గట్టిగా కొట్టడంతో దుర్గ తలుపులు తీసింది. లోపలకు వెళ్లి చూడగా ఇద్దరు చిన్నారులు విగతజీవులుగా పడిఉన్నారు. కూల్‌డ్రింక్‌లో ఎలుకల మందు కలిపి పిల్లలకు ఇవ్వడంతో వారు చనిపోయారు. ఆ డ్రింక్ తాగి ఆత్మాహత్యాయత్నానికి పాల్పడిన దుర్గ మాత్రం ప్రాణాలతో బయటపడింది. వెంటనే గ్రామస్థులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో టెక్కలి రూరల్ సీఐ శ్రీనివాసరావు సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకుని పరిశీలించారు. పోస్టుమార్టం కోసం చిన్నారుల మృతదేహాలను టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. దుర్గను చికిత్స కోసం 108 వాహనంలో టెక్కలి జిల్లా ఆసుపత్రికి తరలించారు. తన భర్త సరిగ్గా చూడకపోవడం వల్లే ఈ అఘాత్యానికి వడిగట్టానని దుర్గ పోలీసులకు తెలిపింది. కళ్లముందే నిత్యం ఆడుతూపాడుతూ తిరిగే చిన్నారులు రుషి, బాలాజీ మృతి చెందడంతో కుటుంబ సభ్యులు, గ్రామస్థులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. మంగళవారం దసరా పత్తిరి వారాలు కావడంతో ఎంతో సందడిగా ఉండవలసిన గ్రామంలో విషాదం నెలకొంది. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# బాధితురాలికి న్యాయం చేస్తాం

**భరోసా కల్పించిన కర్నూలు జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్**

**ఎంతటివారి నైనా ఉపేక్షించేది లేదు.**

**చట్టప్రకారం చర్యలు తీసుకుంటాం.**

**నిష్పక్షపాతంగా దర్యాప్తు పూర్తి చేస్తాం.**



**కర్నూల్ క్రైమ్ అక్టోబర్ 15 ( రిపబ్లిక్ న్యూస్):** పెద్దకడుబూరు మండలం, కల్లు కుంట గ్రామం లో గోవిందమ్మ పై జరిగిన దాడి సంఘటన విషయం పై జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపియస్ మంగళవారం కల్లుకుంట గ్రామం ను సందర్శించారు.

కల్లుకుంట గ్రామంలోని గోవిందమ్మ ఇంటి కి వెళ్ళి గోవిందమ్మను పరామర్శించారు. నేర సంఘటన స్థలాన్ని జిల్లా ఎస్పీ క్షుణ్ణంగా పరిశీలించారు.

బాధితురాలైన గోవిందమ్మ కు న్యాయం చేస్తామన్నారు. నిందితు ల పై చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

**దర్యాప్తు ను నిష్పక్షపాతంగా చేస్తామన్నారు.**

గోవిందమ్మ కు భద్రత కల్పిస్తామన్నారు. బాధితురాలికి న్యాయం చేస్తామని జిల్లా ఎస్పీ భరోసా కల్పించారు.

ఈ దాడి కేసులో పాల్గొన్న కొంతమంది ముద్దాయిలను అరెస్టు చేయడం జరిగిందన్నారు. ఇంకా కొంతమంది ముద్దాయిలను గుర్తించే పని లో ఉన్నామన్నారు.

కల్లుకుంట్ల గ్రామంలో 24 %శ% 7 పోలీస్ పికెట్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.

ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా గట్టి చర్యలు తీసుకుంటామన్నారు. కల్లుగుంట గ్రామంలో శాంతి భద్రతల పరిరక్షణ గట్టి చర్యలు తీసుకోవాలని ఎమ్మిగనూరు డిఎస్పీ గారికి, పెద్ద కడుబూరు పోలీసు అధికారులను ఈ సంధర్భంగా జిల్లా ఎస్పీ జి. బిందు మాధవ్ ఐపీఎస్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ తో పాటు ఎమ్మిగనూరు డిఎస్పీ ఉపేంద్రబాబు, స్పెషల్ బ్రాంచ్ సిఐ ప్రసాద్, కోసిగి సిఐ మంజునాథ్ , ఎమ్మిగనూరు రూరల్ సిఐ విక్రమసింహా, ఆదోని రూరల్ సిఐ నల్లప్ప, పెద్దకడుబూరు ఎస్సై నిరంజన్ , స్పెషల్ బ్రాంచ్ ఎస్సై వేణుగోపాల రాజు ఉన్నారు.

# ఆర్ .ఆర్ .బి, ఐ. బి .పి .ఎస్ ఆఫీసర్స్, క్లరికల్ ప్రిలిమ్స్ నందు గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ విద్యార్థుల ప్రభంజనం.

**నంద్యాల, అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్ ::** నంద్యాల పట్టణం ఎన్జీవోస్ కాలనీ నందు గల శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ విద్యార్థులు రీజినల్ రూరల్ బ్యాంక్ (ఆర్ .ఆర్.బి) ఆఫీసర్స్ ఉద్యోగాలకు 5360 మంది ,క్లరికల్ ఉద్యోగాలకు 3853, ఐబీపీఎస్ క్లరికల్ ఉద్యోగాలకు 2018 మంది విద్యార్థులు మెయిన్స్ కు ఎంపికైనట్లుగా శ్రీ గురు రాఘవేంద్ర బ్యాంకింగ్ కోచింగ్ సెంటర్ చైర్మన్ డా పి. దస్తగిరి రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రీజినల్ రూరల్ బ్యాంక్ , ఐబీపీఎస్ వారు 2024..25 వార్షిక సంవత్సరానికి గాను ఆగస్టు, సెప్టెంబర్ మాసంలో నిర్వహించిన పరీక్షలలో మా కోచింగ్ సెంటర్ విద్యార్థులు అత్యధిక సంఖ్యలో మెయిన్స్ కు అర్హత సాధించారు. మా కోచింగ్ సెంటర్ సాధిస్తున్న విజయాలకు ఈ ఫలితాలే నిదర్శనమని తెలిపారు . మెయిన్స్ కు అర్హత సాధించిన విద్యార్థులకు అభినందనలు తెలిపారు. కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పి మౌలాలి రెడ్డి మాట్లాడుతూ 2024 సెప్టెంబర్ వరకు మా కోచింగ్ సెంటర్ నుండి 41,782 మంది విద్యార్థులు దేశవ్యాప్తంగా వివిధ రకాల బ్యాంకు నందు ఉద్యోగాలను సాధించారు. రాబోయే కాలంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా నందు ఆఫీసర్స్, క్లరికల్ ఉద్యోగాలకు వేలాది సంఖ్యలో నోటిఫికేషన్లు వెలువడుచున్నవన్నారు. కర్నూలు, నంద్యాల జిల్లాలలో గ్రాడ్యుయేషన్ పూర్తి చేసుకున్న యువతి, యువకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరు. కోచింగ్ సెంటర్ నందు ఈ నోటిఫికేషన్లు సంబంధించిన ఉద్యోగాల కొరకు శిక్షణ తరగతులను నిర్వహిస్తున్నామన్నారు. అనతి కాలంలో బ్యాంకు ఉద్యోగాలను సాధించుటకు ఇది అనువైన మార్గం. నిరుద్యోగ యువతీ యువకులు సద్వినియోగ పరచుకోగలరని తెలిపారు. ప్రిలిమ్స్ నందు ఉత్తీర్ణులైన యువతి యువకులకు ప్రత్యేకంగా అభినందనలు తెలియజేశారు.



# మందుబాబులకు పండగ

**నేటి నుంచి మద్యం విక్రయాలు ప్రారంభం**

**బ్రాండ్ల అమ్మకాలకు ఏర్పాట్లు**

**ప్రారంభం కానున్న 133 షాపులు**



**(అమలాపురం- అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్** ప్రభుత్వ మద్యం దుకాణాలు కాస్తా బుధవారం నుంచి ప్రైవేటు మద్యం దుకాణాలు కావడం, అలాగే ఇప్పటివరకు రకరకాల బ్రాండ్లను తాగి విసిగివేసారిపోయిన మందుబాబులకు కొత్త బ్రాండ్లు అందుబాటులోకి రానుండడంతో మందుబాబులకు పండుగ వాతావరణం మొదలైంది. గత ఐదేళ్లుగా అప్పటి వైసీపీ ప్రభుత్వంలో విక్రయించిన నాసిరకం మద్యం తాగిన వారికి ఇక ప్రముఖ బ్రాండ్లకు చెందిన మద్యం దొరకనుంది. దీంతో వారి ఆనందాలకు అవధుల్లేవు. దీనికితోడు ప్రభుత్వం నిర్దేశించిన ధరలకే మద్యం విక్రయాలు జరగనుండడంతో వారిలో ఉత్సాహం ఉరకలు వేస్తుంది. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పరిధిలోని ఆరు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో గల 133 మద్యం షాపులకు గాను 4078 మంది దరఖాస్తులు చేశారు. సోమవారం అమలాపురం కలెక్టరేట్‌లో కలెక్టర్ ఆర్.మహేష్‌కుమార్, ఎక్సైజ్ సూపరింటెండెంట్ ప్రసాద్‌ల ఆధ్వర్యంలో ప్రశాంతంగా లక్కీడ్రా నిర్వహించి విజేతల ఎంపిక పూర్తి చేశారు. దీంతో ఎంపికైనవారు సిండికేట్‌లతో చేతులు కలిపి వ్యాపార లావాదేవీల నిర్వహణకు సిద్ధమయ్యారు. దీనిలో భాగంగా 133 మద్యం షాపులకు ఎంపికైన వ్యాపారులు ప్రభుత్వానికి చెల్లించాల్సిన ధరావతు సొమ్ములు చెల్లించే పనిలో నిమగ్నమయ్యారు. మంగళవారం జిల్లాలో ఉన్న ఆరు ఎక్సైజ్ సర్కిళ్ల పరిధిలో వ్యాపారులతో ఆయా కార్యాలయాలు కిటకిటలాడాయి. చలానాలు చెల్లించి ఎక్సైజ్ ఆఫీసులకు మద్యం వ్యాపారులు క్యూలు కట్టారు. ఈ ప్రక్రియ పూర్తి అయిన తర్వాత వ్యాపారులకు అధికారికంగా మద్యం విక్రయాలకు సంబంధించి లైసెన్సులు జారీ కానున్నాయి. ప్రస్తుతం ఎక్సైజ్ ఆఫీసులు మద్యం వ్యాపారాలతో కిటకిటలాడుతున్నాయి. మరోవైపు షాపులు ఎక్కడ తీసుకోవాలనే దానిపై వ్యాపారులు దృష్టి పెట్టారు. ఎక్కువ విక్రయాలు జరిగే ప్రదేశాలను ఎంపిక చేసుకుని ఆయా ప్రాంతాల్లో మద్యం షాపులు తీసుకునేందుకు లాబీయింగ్‌లు చేస్తున్నారు. బుధవారం నుంచే మద్యం షాపుల్లో విక్రయాలు ప్రారంభించాలన్న ప్రభుత్వ ఆదేశాల నేపథ్యంలో అన్ని షాపుల్లోను అమ్మకాలు జరిగేలా ఎక్సైజ్ శాఖ అధికారులు కూడా తగు జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ప్రభుత్వం ఆధ్వర్యంలో నూతన మద్యం పాలసీ అమలులో భాగంగా జిల్లాలో గల 133 మద్యం షాపుల్లో ఇకపై ప్రముఖ కంపెనీల మద్యం అందుబాటులో ఉండనుంది. దీనిలో భాగంగా ఆయా కంపెనీలకు సంబంధించిన సరుకు ఇప్పటికే లిక్కరు డిపోలకు చేరుకున్నట్టు సమాచారం. ఎంసీ విస్కీ, ఐవీ, రాయల్‌స్టాగ్, రాయల్‌గ్రీన్‌లతో పాటు కింగ్‌ఫిషర్, 100 పైపర్స్ వంటి బీర్లు కూడా మద్యం షాపుల్లో అందుబాటులోకి రానున్నాయి. గతంలో భూమ్‌భూమ్ లాంటి పేర్లతో నాసిరకం బ్రాండ్‌లకు సంబంధించిన మద్యం విక్రయాలు ప్రభుత్వ మద్యం షాపుల ద్వారా విక్రయించారు. వీటిని తాగిన మద్యం ప్రియులు వేల సంఖ్యలో అనారోగ్యానికి గురైనవారు కొందరైతే మృత్యువాత పడ్డవారి సంఖ్య కూడా అదే రీతిలో ఉంది. ప్రస్తుతం ప్రభుత్వ నూతన పాలసీ విధానంలో భాగంగా బ్రాండెడ్ కంపెనీల మద్యం విక్రయించాలన్న నిర్ణయం పట్ల మద్యం ప్రియులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

# పల్లెల అభివృద్దే లక్ష్యం

**పనసపాడులో సీసీ రోడ్డు నిర్మాణాలకు కొబ్బరికాయ కొట్టిన ఎమ్మెల్యే చినరాజప్ప**

**పెద్దాపురం ఎమ్మెల్యే చినరాజప్ప, పల్లె పండుగ కార్యక్రమాలు**



**సామర్లకోట, అక్టోబరు 15 అక్టోబర్ 15, రిపబ్లిక్ న్యూస్** : పల్లెల అభివృద్దే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని పెద్దాపురం ఎమ్మెల్యే నిమ్మ కాయల చినరాజప్ప అన్నారు. పల్లె పండుగ కా ర్యక్రమంలో భాగంగా మంగళవారం మండలం లోని పనసపాడులో సీసీరోడ్లు నిర్మాణాలకు రాజ ప్ప కొబ్బరికాయ కొట్టి శ్రీకారం చుట్టారు. పనస పాడు సర్పంచ్ చీకట్ల వెంకటేష్‌ల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా రాజప్ప మాట్లాడుతూ సీఎం చంద్రబాబు, డి ప్యూటీ సీఎం పవన్ సంయుక్త కృషి మేరకు కేంద్రప్రభుత్వ నిధులతో గ్రామీణ ప్రాంతాల్లో సీసీ రోడ్ల నిర్మాణాలు చేపడుతున్నట్లు చెప్పారు. నియోజకవర్గ పరిధిలో ఆగస్టు 23న నిర్వహించి న గ్రామ సభల్లో వివిద అభివృద్ధి పనులు గుర్తిం చి తీర్మానాలు చేసిన విషయాన్ని ఎమ్మెల్యే గుర్తు చేశారు. అందులో భాగంగా 15 పనులను రూ. 4.80 కోట్ల నిధులతో సీసీ రోడ్లు తొలివిడతగా 9 గ్రామాల్లో చేపడుతున్నట్టు తెలిపారు. మరికొద్ది రోజుల్లో అర్హత ఉన్న కుటుంబాలకు రేషన్ కార్డు లు, ఫించన్లు మంజూరు చేసేందుకు ముఖ్య మంత్రి కార్యాచరణ ఇప్పటికే ప్రారంభించార న్నారు. గ్రామంలో రూ.45 లక్షల వ్యయంతో 2 సీసీ రోడ్లు నిర్మాణాలు చేపడుతున్నట్టు సర్పంచ్ తెలిపారు. కార్యక్రమంలో డబుల్‌సెవెన్ రాజు, డిప్యూటీ తహశీల్దార్ కె.శ్రీనివాస్ పాల్గొన్నారు.

## పల్లెలకు మహర్ధశ : నానాజీ

**సర్పవరం జంక్షన్, అక్టోబరు 15** వైసీపీ పాలన తర్వాత కూటమి ప్రభుత్వంలో పల్లెలకు మహర్ధశ వచ్చిందని, పెద్ద ఎత్తున కోట్లాది నిధులతో మౌలిక వసతుల కల్పనకు శ్రీకారం చుట్టడం జరిగిందని కాకినాడ రూ రల్ ఎమ్మెల్యే పంతం నానాజీ అన్నారు. పల్లె పండుగ వారోత్సవాల్లో భాగంగా మంగళవారం నేమాం, వాకలపూడి, వలసపాకల, రమణయ్యపేట గ్రామాల్లో రూ.2.46 కోట్ల ఉపాధి హామీ నిధులతో నిర్మించనున్న పలు సిమ్మెంట్ రోడ్లు, డ్రైనేజీలు, కనెక్టింగ్ లింక్ రోడ్ల నిర్మాణ పనులకు కూటమి నాయకులు పెంకే శ్రీనివాస బాబా, వాసిరెడ్డి ఏసుదాసు, బీజేపీ నాయకులు రంబాల వెంకటేశ్వరరావులతో కలసి భూమి పూజా నిర్వహించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆగస్టు 22న నిర్వహించిన గ్రామసభలో ప్రజల నుంచి వచ్చి న ప్రతిపాదనల మేరకు నియోజకవర్గంలో పలు అభివృద్ధి పనులకు రూ. 12.36 కోట్లు మంజూరు కావడం జరిగిందన్నారు. గ్రామాల్లో జరుగుతోన్న పనుల్లో ప్రజాభాగస్వామ్యం ఉండాలని కోరారు. కార్యక్రమంలో మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు, డ్వామా పీడీ అడపా వెంకటలక్ష్మి, ఎంపీ డీవో పసుపులేటి శ్రీనివాస్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు జొన్నాడ నరసింహారావు, పిడుగు పాండురంగారావు, సత్యనారాయణమూర్తి, పార్టీ నాయకులు పోసిన రాము, దాసరి శివ, పెరికల గౌతమ్, చొక్కా జగన్, మాతా లక్ష్మణ్ ఉన్నారు

printed and published by B.Nagendra on behaly of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501
EDITOR: B.NAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic@gmali.com